


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 81 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా ఆదివారం 1 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 81 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST SUN 1 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



### విశాఖలో చంద్రబాబు కుటుంబం

## రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది

- అధికార దుర్వినియోగంతో ఎంపీ భరత్‌కు రుషికొండ భూములు కట్టబెట్టారన్న జగన్
- జీవీఎంసీలో వైసీపీ కార్పొరేటర్లపై దాడులు చేసి తీర్మానం నెగ్గించుకున్నారని ఆరోపణ
- చంద్రబాబు, లోకేష్ పాలనను రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారని విమర్శ
- బీసీ మహిళా మేయర్‌ను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం

మిగతా 2లో




# అంబటి ఇంటి వద్ద హై టెన్షన్..

## అద్దాలు, కారు ధ్వంసం.. టీడీపీ శ్రేణుల దాడి

- అంబటి ఇంటిని ముట్టడించిన టీడీపీ శ్రేణులు... చేతులు జోడించి క్షమాపణ చెప్పాలన్న ఎమ్మెల్యే గల్లా మాధవి
- ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యల కలకలం
- అంబటి రాంబాబు నివాసాన్ని ముట్టడించిన టీడీపీ శ్రేణులు
- చేతులు జోడించి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే గల్లా మాధవి డిమాండ్
- అంబటి ఇంటిపై రాళ్లు, కోడిగుడ్ల దాడి.. కారు ధ్వంసం
- ఆయన్ను అరెస్ట్ చేయాలంటూ మహిళా కార్యకర్తల ఆగ్రహం

**పెన్ పవర్ డెస్క్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్ర అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేశారంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. అంబటి బహిరంగంగా, రెండు చేతులు జోడించి క్షమాపణ చెప్పాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి డిమాండ్ చేశారు. ఆమె నేతృత్వంలో వందలాది మంది టీడీపీ కార్యకర్తలు, మహిళలు గుంటూరు నవభారత్ నగర్‌లోని అంబటి నివాసాన్ని ముట్టడించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. గల్లా మాధవి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన టీడీపీ కార్యకర్తలు అంబటి నివాసం వద్దకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఆయనకు

మిగతా 2లో

### సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు తీవ్ర అసభ్య వ్యాఖ్యలు

- గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు
- లడ్డూ నెయ్యి కల్తీ ఫ్లెక్సీపై మొదలైన వివాదం
- గోరంట్లలో అంబటిని అడ్డుకున్న టీడీపీ శ్రేణులు
- అంబటి వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమన్న మంత్రి పార్థసారథి



## గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు

- వ్యోమగాముల భద్రత దృష్ట్యా మానవరహిత రాకెట్ల ప్రయోగం
- మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడి
- రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామన్న ఇస్రో చైర్మన్

తొలి మానవరహిత అంతరిక్ష ప్రయాణ మిషన్ 'గగన్‌యాన్'కు సిద్ధమవుతున్నామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన

మిగతా 2లో

## ఇ-సైకిళ్లపై భారీ రాయితీ..

### గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర



- ఏపీలో ఇ-సైకిళ్లపై రూ.10 వేల రాయితీ ప్రకటించిన ప్రభుత్వం
- 24 గంటల్లో 5,555 సైకిళ్లు పంపిణీ చేసి గిన్నిస్ రికార్డు
- కుప్పంలో 3 కిలోమీటర్లు ఇ-సైకిల్ నడిపిన సీఎం చంద్రబాబు
- రూ.35 వేల సైకిల్‌ను రూ.25 వేలకే పొందే అవకాశం
- ఇ-మోటరాడ్ సంస్థతో ఒప్పందం.. కుప్పంలోనే అసెంబ్లింగ్

మిగతా 2లో



## భారత్ పై ట్రంప్ 50 శాతం సుంకాలు...

### అమెరికా రిటైర్డ్ అధికారి కీలక వ్యాఖ్యలు

- సొంత ప్రయోజనాలకు రాజీపడి ఏ దేశం కూడా ఇతర దేశాలతో చర్చలు జరపబోదని వ్యాఖ్య
- 50 శాతం సుంకాలు విధించడం ట్రంప్ మూర్ఖత్వపు మనస్తత్వానికి నిదర్శనమని ఆగ్రహం

# బలూచిస్తాన్‌లో రెచ్చిపోయిన వేర్పాటువాదులు

### 10 మంది సైనికులతో సహా 37 మంది ఉగ్రవాదులు మృతి..



**పెన్ పవర్ డెస్క్:** పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్లో శనివారం వేర్పాటువాదులు ఒక్కసారిగా రెచ్చిపోయారు. పలు జిల్లాల్లో ప్లాన్ ప్రకారం జరిపిన ఈ దాడుల్లో 10 మంది పాకిస్థాన్ భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోగా, ఎదురుకాల్పుల్లో 37 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.ఏం జరిగిందంటే...బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) అనే నిషేధిత సంస్థ ఈ దాడులు జరిపింది. దీనిని 'ఆపరేషన్ హెరోఫ్' లో రెండో దశగా

మిగతా 2లో



## ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

- కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- బెగ్గిపల్లె గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ
- లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు విచారణ
- పథకాల అమలు తీరుపై స్వయంగా ఆరా తీసిన ముఖ్యమంత్రి
- ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందజేత

మిగతా 2లో

## కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు... ఇవిగో ఆధారాలు



- టీటీడీ నెయ్యి కల్తీకి వైసీపీ ప్రభుత్వమే కారణమన్న పయ్యావుల
- 2022లోనే కల్తీపై సీఎఫ్‌టీఆర్ఐ నివేదిక ఇచ్చినా తొక్కిపెట్టారని ఆరోపణ
- నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్డీడీబీ రిపోర్ట్ నిర్ధారించిందని వెల్లడి
- దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:** తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన విషయాలు వెల్లడించారు. ఈ కల్తీ వ్యవహారానికి పునాది వేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని, ఇందుకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ఆయన తెలిపారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు.

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

### సాహితీ వటవృక్షం జువ్వాడి గౌతమరావు

ఆయన ఒక సాహితీ వటవృక్షం. స్వయంగా కవి మాత్రమే కాకుండా, ఎందరో సాహితీ వేత్తలకు ఆశ్రయ దాత. దివంగత ప్రధాని పీ.వి. నరసింహా రావు, కాళోజీ నారాయణరావు, కోవెల సుప్రసన్న, సంపత్ కుమార ఆచార్య, సామల సదాశివ లాంటి సాహితీ దురంధరులతో సాన్నిహిత్యం కలిగి ఉన్నవారు. ప్రధానంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు గల అనుబంధం, విశ్వనాథను కరీంనగర్ రప్పించి, అక్కడి డిగ్రీ కళాశాల ప్రాచార్యునిగా విధులు నిర్వహించేలా చేసింది. తద్వారా ఉత్తర తెలంగాణకు చెందిన సాహితీవేత్తల సంగమానికి వేదికను ఏర్పరచి, సాహిత్య సుసంపన్నానికి కార్య క్షేత్రాన్ని సిద్ధం చేసింది. ఇలా కరీంనగర్‌లో సాహితీ సౌరభాలు గుబాలించ డానికి అహరహం శ్రమించిన సాహితీ ప్రియుడు జువ్వాడి గౌతమరావు. గౌతమ రావు సాహితీవేత్తనే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు. సోషలిస్టు భావాలను జీర్ణించుకున్న వ్యక్తి. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి. పార్టీ పక్షాన 1977లో పోటీ చేసి ఓటమి చెందాడు. జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929 – 2012) కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1 న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్‌లో విద్యాభ్యాసం సాగించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ ఎల్‌ఎల్‌బీ పట్టా పుచ్చుకున్నాడు. పీవీ నరసింహారావు, కోవెల సుప్రసన్నాచార్య, కోవెల సంపత్కుమారాచార్య వంటి సాహితీ మిత్రులతో ఆయనకు చాలా సాన్నిహిత్యం ఉన్నది. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర అసామాన్యం, అద్వితీయం. కరీంనగర్‌లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్ఠులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటు పడ్డాడు. వరంగల్‌లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్‌లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాది మంది సాహితీ కారులకు ఆశ్రయ మిచ్చాడు. ప్రగతి గామిగా ఉంటూనే విశ్వనాథ రామాయణ కల్పవృక్షానికి, విశ్వనాథకు భక్తుడిగా మారాడు. ప్రేమతో విశ్వనాథుని తన హృదయంలో దాచుకొన్నాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు జువ్వాడి అత్యంత ఆత్మీయుడు. విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని శ్రావ్యమైన కంఠంతో తమదైన శైలిలో అంతరార్థాలను విశదీకరిస్తూ రసికులకు వినిపించ గలిగి, అయన మూర్తి తత్వాన్ని ఆవిష్కరించాడు. తానే రచించాడా అన్నంతగా ప్రజల్లోకి రామాయణ కల్పవృక్షాన్ని తీసుకెళ్లాడు. జువ్వాడి ప్రోద్బలంతోనే విశ్వనాథ సత్య నారాయణ కరీంనగర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. విశ్వనాథ 'భక్తియోగ' అనే పద్యకావ్య సంపుటిని జువ్వాడి కోసం రాసి అంకితం ఇచ్చారు. 'కల్పవృక్షంలో కైకేయి', 'వేయి పడగలలో విశ్వనాథ జీవితం' వంటి జువ్వాడి సాహిత్య వ్యాసాలు సాహిత్యలోకంలో సంచలనాలు సృష్టించాయి. నవ్య సాహిత్యోద్యమ కాలంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ కొంతకాలం పాటు "జయంతి" అనే సాహిత్య పత్రిక నడిపాడు. తర్వాత దానికి జువ్వాడి సారథ్యం వహించాడు. వివిధ పత్రికల్లో జువ్వాడి రాసిన వ్యాసాలన్నింటినీ సంకలనం చేసి తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ వెలిచాల కొండలరావు 'సాహిత్య ధార' పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించాడు. జువ్వాడి సాహిత్య కృషికి గాని, సంపాదకత్వం వహించినప్పటి జయంతి పత్రికకు గాని రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. అయినా జయంతి సంపాదకుడిగా ఆయన సంపాదకత్వం పత్రికా రంగానికే వన్నె తెచ్చింది. నాడు ఇంటర్ చివరి సంవత్సరం చదువుతున్న సి.నారాయణరెడ్డి తొలి కవిత అచ్చయింది ఆ పత్రికలోనే. జీవితమంతా సాహితీ అధ్యయనం తోను, విశ్వనాథ కల్పవృక్ష గానంతోను గడిపాడు. ఇటీవలే విశ్వనాథ ప్రత్యేక సంచికను సాహిత్యపీఠం ఆయనకు అంకితం చేసింది.

### కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ గుట్టురట్టు... ఇవిగో ఆధారాలు

- మొదటి పేజి తరువాయి

2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే టీటీడీ నెయ్యి సరఫరా నిబంధనలను అనర్హులకు అనుకూలంగా మార్చారని పయ్యావుల ఆరోపించారు. గతంలో సరఫరాదారులకు ఉండాల్సిన రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి తగ్గించి కల్తీకి తలుపులు తెరిచారని విమర్శించారు. 2022లోనే నెయ్యి నాణ్యతపై అనుమానంతో మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ పంపగా, అందులో జంతు అవశేషాలున్నట్లు నివేదిక వచ్చిందని తెలిపారు. కానీ, నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఆ నివేదికను తొక్కిపెట్టి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు.ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయని మంత్రి తెలిపారు. ఈ వ్యవహారంలో సుమారు రూ.240 కోట్ల అవినీతి జరిగినట్లు ప్రాథమికంగా తేలిందన్నారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న ఈ కల్తీ కథలో కీలక వ్యక్తి అని, అతడు లీటరుకు రూ.25 చొప్పున లంచం డిమాండ్ చేసినట్లు సిట్ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. చిన్న అప్పన్న ఖాతాకు నేరుగా రూ.4 కోట్లు బదిలీ అయ్యాయని, దీని వెనుక ఉన్న పెద్ద తలలు ఎవరో తేలాల్సి ఉందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ప్రక్షాళన చేపట్టామని పయ్యావుల వివరించారు. నెయ్యి నమూనాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (చీఐఐదీ)కు పంపగా, అందులో జంతువుల కొవ్వు కలిసినట్లు శాస్త్రీయంగా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. సిట్ చార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో కూడా ఈ విషయం స్పష్టంగా ఉందని చెప్పారు. ఇంత స్పష్టమైన నివేదికలు ఉండగా, వైసీపీ నేతలు తమకు క్లీన్‌చిట్ వచ్చిందంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

"దేవుడి విషయంలో తప్పు చేసి పశ్చాత్తాపం లేకుండా సంబరాలు చేసుకుంటున్నారు. మీకు జైళ్లు, బెయిళ్లు కొత్త కాదు, వాటిపై సంబరాలు చేసుకోండి కానీ, స్వామివారి విషయంలో అబద్ధాలు ఆడకండి" అని పయ్యావుల హితవు పలికారు. తిరుమల పవిత్రతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఈ వ్యవహారంలో దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నుంచి తిరిగి వచ్చాక, ఈ అంశంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

# అంబటి ఇంటి వద్ద హై టెన్షన్..

వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆగ్రహంతో ఉన్న కొందరు కార్యకర్తలు అంబటి ఇంటిపై రాళ్ల రువ్వగా, మరికొందరు ఇంటి బయటన ఉన్న కారును ధ్వంసం చేశారు. టీడీపీ కార్యకర్తల దాడుల్లో ఇంటి కిటికీ అద్దాలు, పూలకుండీలు పగిలిపోయాయి. టీడీపీ మహిళా కార్యకర్తలు చీపురు కట్టలతో నిరసన తెలుపుతూ, అంబటి నివాసంపై కోడిగుడ్లు విసిరారు.ః

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తిని ఇంతటి అసభ్యకరంగా దూషించడం హేయమైన చర్య. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ప్రజలందరి ముందు చేతులు జోడించి క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు.మహిళా కార్యకర్తలు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు మాకు దైవంతో సమానం. గతంలో ఆయన

కుటుంబసభ్యులను దూషించినప్పుడు సంయమనం పాటించాం. కానీ ఈసారి సహించేది లేదు. అంబటి రాంబాబును వెంటనే అరెస్ట్ చేయాలి, లేదంటే మాకు అప్పగించాలి" అంటూ వారు పోలీసులను డిమాండ్ చేశారు. ఈ ఆందోళనతో అంబటి నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## విశాఖలో చంద్రబాబు కుటుంబం రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబంపై వైసీపీ అధినేత జగన్ సంచలన ఆరోపణలు చేశారు. విశాఖపట్నంలో సుమారు రూ.5,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అధికార దుర్వినియోగంతో కబ్జా చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు హాలో ఇండియాడ ఇది ఒక వేక్–అప్ కాల్" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చంద్రబాబు కుటుంబం సాగిస్తున్న భూ దోపిడీని దేశం గమనించాలని కోరారు.రుషికొండ సమీపంలో ఉన్న 54.79 ఎకరాల అత్యంత విలువైన భూమిని చంద్రబాబు తన కుటుంబ సభ్యుడైన విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు అక్రమంగా కట్టబెట్టారని జగన్ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేసిన ఈ భూములను ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ఉచితంగా బహుమానంగా ఇచ్చిందని ధ్వజమెత్తారు. నారా లోకేశ్ కు ఎలాంటి అధికార పరిధి లేకపోయినా, విద్యాశాఖ ద్వారా ఒక మెమో జారీ చేయించి తన తోడల్లుడికి భూములు కేటాయించేలా చక్రం తిప్పారని జగన్ మండిపడ్డారు. ఇది చంద్రబాబు కుటుంబ కుట్రలో భాగమేనని విమర్శించారు.

ఈ భూ కేటాయింపు తీర్మానాన్ని ఆమోదింపజేయడానికి చంద్రబాబు తీవ్ర ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడ్డారని జగన్ పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సభ్యులను భయపెట్టి ఏకపక్షంగా ఆమోదించుకున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ప్రయత్నించిన వైసీపీ కార్పొరేటర్లపై భౌతిక దాడులు చేసి, బలవంతంగా బయటకు పంపించారని, ఈ దాడుల్లో పలువురు గాయపడినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని తెలిపారు. ఈ భూ దోపిడీని అమలు చేయడం కోసమే బీసీ యాదవ వర్గానికి చెందిన వైసీపీ మహిళా మేయర్‌ను తొలగించారని, కార్పొరేటర్లను కోట్లతో కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని బుల్డోజ్ చేశారని ఆరోపించారు.చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ ప్రభుత్వ ఆస్తులు మాయమవుతాయని, వారి కుటుంబ ఆస్తులు మాత్రం పెరుగుతాయని, ఇది ఒక పరిపాటిగా మారిపోయిందని జగన్ విమర్శించారు. చంద్రబాబు, లోకేశ్ తమ పాలనను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు.

## భారత్ పై ట్రంప్ 50 శాతం సుంకాలు...

భారతదేశం తన సొంత ప్రయోజనాలను కాదని, అమెరికా చెప్పే ప్రతిదానికి తలాడించదని యూఎస్ రిటైర్డ్ ఆర్మీ కల్నల్, రక్షణ రంగ నిపుణుడు డగ్లస్ మాక్‌గ్రెగర్ అన్నారు. సొంత ప్రయోజనాలకు రాజీపడి ఏ దేశం కూడా ఇతర దేశాలతో చర్చలు జరపబోదని అన్నారు. రష్యాతో వ్యాపారం చేస్తోందన్న కారణంతో భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు 50 శాతం సుంకాలు విధించడం ట్రంప్ మూర్ఖ మనస్తత్వానికి నిదర్శనమని మండిపడ్డారు.కొంతకాలంగా అమెరికా, భారత్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలపై డగ్లస్ స్పందిస్తూ, అమెరికా ఎప్పుడూ కూడా ప్రపంచ దేశాలు తమకు అనుకూలంగా ఉండాలని కోరుకుంటుందని, లేదంటే వ్యతిరేకంగా ఉన్నాయని భావిస్తుందని అన్నారు. అమెరికా చెప్పే ప్రతి అంశంతో లేదా అమెరికా చేసే ప్రతి దానితో భారత్ ఎప్పుడూ ఏకీభవించాలని చూడవద్దని అన్నారు.దశాబ్దాలుగా భారత్, రష్యా మిత్ర దేశాలుగా కొనసాగుతున్నాయని, ఇప్పుడు వాటిని కలిసి వ్యాపారం చేయవద్దంటే అవి అమెరికాను వ్యతిరేకించే అవకాశం ఉందని అన్నారు. "మీరు రష్యాతో వ్యాపారం చేస్తే కనుక మేం మీకు వ్యతిరేకం" అనేది మూర్ఖత్వమని అన్నారు. మలేసియా వంటి దేశాలు అమెరికాతో వాణిజ్య ఒప్పందం కోసం తమ ముఖ్య విధానాల విషయంలో కూడా రాజీపడాల్సి వచ్చిందని అన్నారు. ప్రపంచ దేశాలపై బెదిరింపులకు పాల్పడుతూ ఇష్టారీతిన సుంకాలు విధిస్తే అది అమెరికాకే నష్టమని అన్నారు.

## ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ప్రజలతో మమేకమయ్యారు. శనివారం ఆయన బెగ్గిపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే స్వయంగా వెళ్లి, వారిని ఆప్యాయంగా పలకరించారు.గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వారి యోగక్షేమాలను విచారించి, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందించారు.

మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్నతాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, వెంకటరామప్పకు వృద్ధాప్య పింఛను అందజేసి వారికి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రే నేరుగా తమ ఇంటికి వచ్చి పింఛను అందించడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంలో భాగంగా సీఎం ఈ కార్యక్రమం చేపట్టారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ దాష్టికం

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విద్యార్థిపై ఉపాధ్యాయుల దాడి

**ఆత్రేయపురం పెన్ పవర్ , జనవరి 31:** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన మైగపుల సాయితేజ కుటుంబ పోషణ కోసం సింగపూర్‌లో ఉద్యోగం చేస్తూ, తన పిల్లలకు మెరుగైన విద్య అందించాలనే ఆశతో రావులపాలెం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో చేర్పించారు. అయితే అదే పాఠశాలలో ఆయన పెద్ద కుమారుడిపై జరిగిన దాష్టికం ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతోంది.



సాయితేజ పెద్ద కుమారుడు చైతన్య శ్రీవిష్ణు కార్తీక్ కుమార్ ప్రస్తుతం 6వ తరగతి చదువుతుండగా, చిన్న కుమారుడు జయదీప్ 5వ తరగతి చదువుతున్నాడు. బుధవారం (జనవరి 29) పాఠశాలలో జాన్, శాంతి అనే ఉపాధ్యాయులు కార్తీక్ కుమార్‌ను తీవ్రంగా కొట్టారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.పాఠశాలలో జరిగిన దాడి విషయాన్ని బాలుడు పూర్తిగా చెప్పకుండా, "చేతులు నొప్పిగా ఉన్నాయి" అని మాత్రమే తల్లికి చెప్పడంతో ఆమె పెద్దగా అనుమానించలేదు. అయితే శనివారం స్నానం చేయించేటప్పుడు బాలుడి చేతులు, మోచేతులపై తీవ్ర గాయాలు, నల్లగా మారిన వాతలు కనిపించడంతో తల్లి తీవ్రంగా విచారానికి లోనయ్యింది.

ఉపాధ్యాయులు తన కుమారుడిని వాతలు వచ్చేలా కొట్టారని తెలుసుకుని తల్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, "ఇదేనా పిల్లలకు నేర్పే విద్యా విధానం?" అంటూ కన్నీటి పర్యంతమైంది. ఈ విషయం స్థానికులకు తెలియడంతో పాఠశాల యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. పిల్లలపై శారీరక దండన చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. చిన్నారులపై హింసకు పాల్పడిన ఉపాధ్యాయులను విధుల నుంచి తొలగించి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.ఈ ఘటన విషయం విదేశాల్లో ఉన్న తండ్రికి తెలియడంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారని కుటుంబ సభ్యులు తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడి సంపాదిస్తే, చదువు పేరుతో గాయాలు చేయడం బాధాకరమని ఆయన ఫోన్‌లో ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్కూల్ యాజమాన్యం ఇప్పటివరకు ఈ ఘటనపై అధికారికంగా స్పందించలేదు.ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బలూచిస్తాన్‌లో రెచ్చిపోయిన వేర్పాటువాదులు

- మొదటి పేజి తరువాయి

చెప్పుకుంటున్నారు. ఉగ్రవాదులు ఒకే సమయంలో వేర్వేరు నగరాల్లో ఉన్న సైనిక శిబిరాలు, ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు చేశారు.

సోషల్ మీడియాలో వచ్చిన వీడియోల ప్రకారం.. ఉగ్రవాదులు జనావాసాల్లోకి చొరబడి వాహనాలకు నిప్పంటించారు. రైఫిళ్లు పట్టుకుని రోడ్ల మీద తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. క్వెట్టా, గ్వాదర్, నుష్కి వంటి నగరాల్లో కాల్పులు, పేలుళ్లు జరిపారు.

దింతో ప్రాంతీయ రాజధాని అయిన క్వెట్టాలో పరిస్థితి చాలా దారుణంగా మారింది. బాంబు పేలుళ్లు, కాల్పులు ఆగకపోవడంతో అధికారులు ఆసుపత్రుల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. సరియాబ్ రోడ్డులో ఓ పోలీసు వాహనంపై దాడి చేసి ఇద్దరు అధికారులను చంపడమే కాకుండా, వాహనాన్ని తగలబెట్టారు. సైన్యం, ఇంటెలిజెన్స్ ఆఫీసులపై ఆత్మాహుతి దాడులు చేశామని, కొన్ని చోట్ల సైనిక శిబిరాల్లోకి కూడా చొరబడ్డామని దీూా ప్రకటించుకుంది. పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఈ ఘటనలను ధృవీకరించారు. ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోందని, ఇప్పటికే 37 మందిని మట్టుబెట్టామని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడేందుకు భద్రతా దళాలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది.

## ఇ-సైకిళ్లపై భారీ రాయితీ..

### గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర

ఏపీలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు పర్యావరణ హిత ఇ–సైకిళ్లను భారీ రాయితీపై అందిస్తోంది. ఈ క్రమంలో చిత్తూరు జిల్లా కుప్పంలో 24 గంటల వ్యవధిలో 5,555 ఇ–సైకిళ్లను పంపిణీ చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. పర్యావరణ హితమైన కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.రూ.10 వేల సబ్సిడీ.. రూ.25 వేలకే సైకిల్ ఇ–మోటరాడ్స్ అనే సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, రూ.35,000 విలువైన ఒక్కో ఇ–సైకిల్‌పై ప్రభుత్వం రూ.10,000 రాయితీ కల్పిస్తోంది. దీంతో ప్రజలు కేవలం రూ.25,000 చెల్లించి ఈ సైకిల్‌ను సొంతం చేసుకోవచ్చు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే ఈ సైకిల్ 40 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని అధికారులు తెలిపారు. విశేషమేమిటంటే ఈ సైకిళ్లను కుప్పంలోనే ఇ–మోటరాడ్ సంస్థ అసెంబుల్ చేస్తోంది.సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఈ సైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తూంసీలోని ప్రజావేదిక వద్దకు ఆయన దాదాపు 3 కిలోమీటర్ల దూరం ఇ–సైకిల్‌పై ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం గిన్నిస్ రికార్డు సాధించినందుకు గాను చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ధృవీకరణ పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, కుప్పం ఒక కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిందని అన్నారు. "ఎన్నికల్లో సైకిల్‌కు ఓటేశారు, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం" అని పేర్కొన్నారు. ఇ–సైకిళ్లకు పైసా ఖర్చు లేకుండా ఇంట్లోనే ఛార్జింగ్ చేసుకోవచ్చని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.

## గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు

- మొదటి పేజి తరువాయి

8 వేలకు పైగా ప్రయోగాలు సఫలమయ్యాయని తెలిపారు. వ్యోమగాముల భద్రత దృష్ట్యా మూడు మానవ రహిత రాకెట్‌లను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని వెల్లడించారు.రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామని, గగన్‌యాన్ మిషన్ విజయవంతం చేయడమే అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. రెండో మానవరహిత రాకెట్ ప్రయోగం ఈ ఏడాది చివరలో ఉంటుందని తెలిపారు. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ చేపట్టగా, ఈ ప్రాజెక్టు తుది దశకు చేరిందని అన్నారు.మానవ సహిత స్పేస్ మిషన్‌లో భాగంగా మార్చిలో వ్యోమమిత్ర రోబోను అంతరిక్షంలోకి పంపనున్నారు. కాగా, 2027లో చేపట్టనున్న గగన్‌యాన్ మిషన్ కోసం వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా ఎంపికైన విషయం తెలిసిందే.

## ఏప్రిల్ 30 నాటికి అయోధ్య రామాలయం అన్ని పనులు పూర్తి

- మొదటి పేజి తరువాయి

అవి పూర్తవుతాయని తెలిపారు. రూ.1,900 కోట్లకు గాను ఇప్పటి వరకు రూ.1,600 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ఏప్రిల్ 30 నాటికి పేపర్ వర్క్, బిల్లు చెల్లింపులు కూడా పూర్తవుతాయని అన్నారు. ఆ తర్వాత ఆలయం శ్రీరామ జన్మభూమి ఆలయ ట్రస్ట్ పరిధిలోకి వస్తుందని వెల్లడించారు.

# భక్తజన సంద్రం మధ్య భీమేశ్వర స్వామి రథయాత్ర వైభవం

**'శంభో శంకర' అంటూ రథయాత్రను ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి సుభాష్**




**రామచంద్రపురం/ద్రాక్షారామం, పెన్ పవర్,జనవరి 31 –** పంచరామక్షేత్రాల్లో ప్రముఖమైన ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన రథయాత్ర కార్యక్రమం భక్తజన సందోహం, వేదోక్త మంత్రోచ్చారణలు, శైవ ఆగమ శాస్త్ర పద్ధతుల మధ్య అత్యంత వైభవంగా సాగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం కలిసి కొబ్బరికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. వేలాది మంది భక్తుల మధ్య స్వామివారి రథం ద్రాక్షారామం వీధుల్లో ఊరేగుతూ భక్తి నామస్మరణలతో పరిసరాలను మార్మోగించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...శ్రీ భీమేశ్వర స్వామి కటాక్షం మనందరికీ దైవబలమని, భక్తి--సేవ--సమర్పణలే సమాజానికి పునాదులని పేర్కొన్నారు. రథయాత్రతో ద్రాక్షారామం ఆధ్యాత్మిక కాంతులతో విరాజిల్లిందని, ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సద్భావనలను పెంపొందిస్తాయని తెలిపారు. ఆలయాల అభివృద్ధి, సంప్రదాయా ల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకట దుర్గా భవాని, ఏఎంసీ చైర్మన్ అక్కల రేశ్వంత్ రాయ్,



ద్రాక్షారామం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, దేవస్థాన అధికారులు, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ప్రతినిధులు, వేలాది మంది భక్తులు పాల్గొని రథయాత్రను ఘనంగా నిర్వహించారు.

# పెన్ పవర్

కాకినాడ

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులు JNTUK ఇన్నోవేషన్ ఫెయిర్‌లో అద్భుత ప్రదర్శన





**గండేపల్లి, పెన్ పవర్, జనవరి ,31:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ లో జరిగిన జె ఎన్ టి యు కె. ఇన్నోవేషన్ ఫెయిర్‌లో ఆదిత్య యూనివర్సిటీ తరపున రెండు బృందాలు విద్యార్థులు తమ వినూత్న ప్రాజెక్టులతో అందరి దృష్టిని ఆకర్షించారు.ఆదిత్య యూనివర్సిటీ ప్రో–ఛాన్సలర్ డాక్టర్ సతీష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శనలో, గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారికి విద్యార్థులు తమ ప్రాజెక్టులను వివరించే అరుదైన అవకాశం లభించింది. ముఖ్యంగా, అరటి దవ్వ (బొడ్డు/వ్యర్థం)తో తయారు చేసిన లిలిచాక్లెట్స్, లిలిజామ్ మరియు బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ ప్రాజెక్టులను విద్యార్థులు లోకేష్ గారికి వివరించారు. ఈ ప్రాజెక్టులు పర్యావరణ సమస్యలు పరిష్కరించే దిశగా అద్భుతమైన ఆవిష్కరణలు గా నిలిచాయి.మంత్రి లోకేష్ విద్యార్థుల సృజనాత్మకతను, సాంకేతిక లోతును హృదయపూర్వకంగా అభినందించారు. సమస్యలను లోతుగా పరిశీలించి, వాటిని పరిష్కరించే దిశగా నూతన ఆవిష్కరణలు చేయాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్,కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,ఎమ్మెల్సీ పి.రాజశేఖర్, రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, జె ఎన్ టి యు కె వైస్ ఛాన్సలర్ డా. సిహెచ్ శివరామకృష్ణ ప్రసాద్, డా. నల్లమిల్లి సుగుణ రెడ్డి తదితర ప్రముఖ అధికారులు విద్యార్థులను అభినందించారు. ఇది ఆదిత్య యూనివర్సిటీ ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు సస్టైనబుల్ డెవలప్‌మెంట్‌పై ఉన్న దృష్టిని మరింత బలోపేతం చేసింది. ఆదిత్య యూనివర్సిటీ ఎల్లప్పుడూ విద్యార్థుల సృజనాత్మకతను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహిస్తూ, సమాజానికి ఉపయోగకరమైన ఆవిష్కరణల దిశగా ముందుకు సాగుతుందని డిప్యూటీ ప్రో ఛాన్సర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి మరియు ప్రో వైస్ ఛాన్సర్ డా. ఏ. రమేష్, డీన్ డా. జి. సంజీవ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. వి.సాయికృష్ణ మరియు ఇడిసి కోఆర్డినేటర్ టి.చరణ్ సంజీవ్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు నవీన్



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 31:** భారతదేశంలో ఏ రాష్ట్రంలోను అమలుచేయని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. పింఛన్ల పంపిణీ అందులో ఒక భాగమన్నారు. శనివారం జగ్గంపేటలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారికి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకంతో దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. ఆదివారం వస్తుంది అంటే ఒకరోజు ముందే పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిలోనూ దూసుకుపోతున్నామన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో వృద్ధులకు, వితంతువులకు, విభిన్న ప్రతిభవంతులకు, వివిధ కులాల వారికి సామాజిక, ఆర్థిక భద్రత కోసం పింఛన్లు అందిస్తున్నామని ఆయన అన్నారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించి కోట్లాది రూపాయలుపంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్విఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, బుర్రి సత్తిబాబు, రాష్ట్ర డైరెక్టర్ వెన్న శివ, దేవరపల్లి మూర్తి, పిలా మహేష్, మారిశెట్టి రాధా, కొండ్రోతు శ్రీను , నలమాటి ఆనంద్, సాంబత్తుల చంద్రశేఖర్ రాజేష్, అరటా పోలీస్, పంచాయతీ సెక్రెటరీ శివ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## మందేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ఉచిత వైద్య శిబిరం




**కొత్తపేట మెన్ పవర్ జనవరి 31:**కొత్తపేట మండలం మందేశ్వర స్వామి--శనీశ్వర స్వామి దేవాలయంలో శని తయోదశి సందర్భంగా శనివారం భక్తుల సందడి నెలకొంది. ఉదయం తెల్లవారుజామునుంచే శనిదేవుని దర్శనం కోసం భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు శనిదేవునికి నువ్వులు, నూనె, పుష్పాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శని త్రయోదశి ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు, తాగునీరు, శానిటేషన్ వంటి సౌకర్యాలను అందుబాటులో ఉంచారు. భక్తుల భద్రత దృష్ట్యా స్వచ్ఛంద సేవకులు సేవలందించారు. ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం విశేషం. వానపల్లి పీహెచ్‌కు చెందిన ఎంపీఎన్జీవో రవిశేఖర్, ఎస్‌యూవో రాజబాబు, పి అరుణ కుమారి, బి శ్రీనివాస్, ఐ శ్రీనివాస్, బి నాగమణి, వి. రాధాకృష్ణ శిబిరంలో పాల్గొని దర్శనానికి వచ్చిన భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలకు అవసరమైన ప్రాథమిక చికిత్సలు అందించడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. భక్తుల అధిక రాకతో మందేశ్వర స్వామి--శనీశ్వర స్వామి దేవాలయం ఆధ్యాత్మిక వాతావరణంతో మేళవించి పండుగ కళను సంతరించుకుంది. భక్తులు శనిదేవుని కృపతో సకల బాధలు తొలగిపోవాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు.

# తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని కోర్టు చెప్పినా ఆగని తప్పుడు ప్రచారం



- నరసాపురం పార్లమెంట్ పరిశీలికులు ముదునూరి
- ప్రత్తిపాడు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, జనవరి 31:**తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని దుష్ప్రచారం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కూటమి నేతలు,తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు,ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు డిమాండ్ చేశారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూటమి నాయకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదునూరి మురళీకృష్ణంరాజు మీడియాతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు కలవలేదని సిబిఐ,సుప్రీంకోర్టు వెల్లడించినప్పటికీ ఇంకా దుష్ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. దీనిపై పదేపదే తప్పుడు ప్రచారం చేసిన కూటమి నేతలు చేసిన తప్పుకు పశ్చాత్తాపం పడకుండా,కొత్తగా రసాయనాలు కలిసాయంటూ మరో దుష్ప్రచారానికి తెరతీసారని మండిపడ్డారు. చంద్రబాబుకు చెందిన హెరిటేజ్ కంపెనీలో రసాయనాలు వాడకుండానే నెయ్యి తయారు చేస్తున్నారా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే,డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారనన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులకు ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి మంచి బుద్ధిని ప్రసాదించాలని దేవున్ని కోరుకున్నానని ఆయన మీడియా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్,నాయకులు ఎంపిటిసి సీంద్రిపు భాస్కరరావు,తాళ్ళపూడి బుజ్జి, గోనగాని అజయ్,కోలా తాతబాబు,జువ్వల దొరబాబు,కోన బాబ్జి, దాడి పుత్రయ్య, పెండ్యాల అబ్బాయి, నానిపల్లి నాని, మారెళ్ల అప్పనబాబు, జువ్వల రాజు, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

## కర్నాకుల అక్రమ అరెస్ట్ కు వ్యతిరేకంగా రైతుకూలీ సంఘం నిరసన




**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 31:** ప్రజల అనారోగ్యాలకు కారణమయ్యే జిందాల్ పవర్ ప్లాంట్ కంపెనీ పనులు తక్షణమే నిలిపివేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే ప్రభుత్వం (ఆర్డిఓ, ఎమ్మార్వో, డి ఎస్ పి) వారు పెద్దాపురం మండలం ఆనూరు గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. దీనిని అడ్డుకుంటారనే నెపంతో జగ్గంపేట పోలీస్ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులను పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడాన్ని ఖండిస్తూ జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్ లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కాకినాడ వస్తున్నాడని మా నాయకుని హౌస్ అరెస్ట్ చేసి నిర్బంధించారని అలాగే ఇప్పుడు జిందాల్ కి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని అనూరు గ్రామ సభకు వెళ్లకుండా అరెస్ట్ చేశారు అని వారు తెలిపారు. ఇలాంటి మాయ మాటలతో, అక్రమ అరెస్టులతో, నిర్బంధాలతో పోరాటాలను ఆపలేరని, కూటమి ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే భవిష్యత్తులో ప్రజాగ్రహాలకు గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు కె. రామలింగేశ్వర రావు, రంగవల్లి నగర్ నాయకులు డాన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బాజాబందుల రమణ కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 31:**జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం కె. గోపాలపురం గ్రామం లో బాజాబందుల రమణ తండ్రి రామారావు ఇటీవల స్వర్గస్తులైనారు. ఈరోజు వారి గ్రామంలో వారి స్వగృహంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా రామారావు చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరిగే వీరబాబు, కర్రి శివ, దుర్గ (సాహో ) పైలా వీరబాబు, గోపాల విష్ణు, పాఠంశెట్టి రమేష్,మాదారపు వీరబాబు, అడబాల వీరబాబు తదితరులు ఉన్నారు.

# నిరుపేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యం





దేశానికే ఆదర్శంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ: ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం మండలం, జనవరి 31:**నిరుపేదల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం -- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
దేశానికే ఆదర్శంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ
భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలుకాని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.
శనివారం రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారికి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి నెలా పింఛన్లు సకాలంలో అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఆదివారం వస్తే ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. సంక్షేమంతో పాటుఅభివృద్ధిలోనూ రాష్ట్రం వేగంగా ముందుకు సాగుతోందని చెప్పారు.
కొత్తపేట నియోజకవర్గంలో మొత్తం 42,069 మందికి సామాజిక, ఆర్థిక భద్రత కల్పించే విధంగా పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం నియోజకవర్గ వ్యాప్తంగా రూ.18 కోట్ల 30 లక్షల 30 వేల రూపాయల పింఛన్ల పంపిణీ జరుగుతోందని వివరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో
## "ప్రొడక్ట్ మేనేజ్మెంట్ ఫర్ డేటా సైన్స్ ఇంజనీర్స్"




**గండేపల్లి, పెన్ పవర్, జనవరి ,31:**గండేపల్లి మండలం సూరంపాలెం స్థానిక ఇంజనీరింగ్ కళాశాల డేటా సైన్స్ విభాగం వారు సొసైటీ ఫర్ డేటా సైన్స్ స్టూడెంట్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో శనివారం బి.టెక్ 2వ మరియు 3వ సంవత్సరం డేటా సైన్స్ విద్యార్థినీ, విద్యార్థులకు "ప్రొడక్ట్ మేనేజ్మెంట్ ఫర్ డేటా సైన్స్ ఇంజనీర్స్" అనే అంశంపై ఇండస్ట్రీ ఎక్స్పర్ట్ గెస్ట్ లెక్చర్ నిర్వహించామని, ఈ కార్యక్రమానికి వక్తగా శ్రీ జగన్నాథ్ సుహిత్, ప్రగతి అలమ్నస్ మరియు సీనియర్ మేనేజర్, కేకా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదు వారు విచ్చేసారని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియజేసారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు నూతన టెక్నాలజీల గురించి అవగాహన కల్పించి వారిని భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే మంచి ఇంజనీర్లుగా తయారు చేస్తోందని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా వక్తగా విచ్చేసిన శ్రీ జగన్నాధ్ సుహిత్ మాట్లాడుతూ, ప్రొడక్ట్ మేనేజ్మెంట్ ఫర్ డేటా సైన్స్ ఇంజనీర్స్ అంటే డేటా సైన్స్ ఇంజనీర్లు వ్యాపార సమస్యలను అర్థం చేసుకుని డేటా ఆధారంగా పరిష్కారాలు రూపొందించడం అని, వారు వినియోగుదారుల అవసరాలకు సరిపోయే మోడల్స్ ను అభివృద్ధి చేసి వాటి పనితీరును నిరంతరం మెరుగుపరుస్తారని అలాగే డేటా నైతికత, గోప్యత మరియు నమ్మకమైన ఫలితాలపై కూడా దృష్టి పెడతారని వివరించారు.
ఈ కార్యక్రమంలో డేటా సైన్స్ విభాగాదిపతి శ్రీ ఎం.వి. రాజేష్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం కల్పించిన ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల వారికి తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, రిసోర్స్ పర్సన్స్ కి తమ అభినందనలు తెలియచేసారు.
ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం.వి. హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డా౹౹ కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా౹౹ జి. నరేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల ముఖాల్లో చిరునవ్వే టిడిపి ప్రభుత్వ ధ్యేయం,



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 31:**పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, నిరుపేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని కాట్రేనికోన మండల
ఎస్ సి సెల్ అధ్యక్షుడు బడుగు పుల్లారావు పేర్కొన్నారు.
శనివారం కాట్రేనికోన మండల పరిధిలో పల్లంకుర్రు గ్రామ పంచాయతీలో వివిధ ప్రాంతాల్లో 'ఎన్టీఆర్ భరోసా'సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పింఛన్ల పంపిణీని ఒకరోజు ముందుగానే చేపట్టిందన్నారు
ఈ సందర్భంగా ఎస్ సి సెల్ అధ్యక్షుడు బడుగు పుల్లారావు స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి,వారిని ఆప్యాయంగా పలకరిస్తూ పింఛన్ నగదును అందజేశారు.సంక్షేమం ప్రజల ముంగిటకే చేరాలి అనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# పెన్షన్ పంపిణీలో పారదర్శకతకు కూటమి ప్రభుత్వమే నిదర్శనం




**కొత్తపేట, పెన్ పవర్, జనవరి31;**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, పెన్షన్ పంపిణీలో పూర్తి స్థాయి పారదర్శకతను పాటిస్తోంది. పెన్షన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఒక్కరోజు కూడా ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో సెలవు దినాలలో సైతం ఒకరోజు శనివారంముందుగానే పెన్షన్లను పంపిణీ చేస్తోంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చిన నేపథ్యంలో, కొత్తపేట సచివాలయం--2 పరిధిలో టిడిపి సీనియర్ నాయకులు గుబ్బల మూర్తి సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ దారుల ఇంటివద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు.
ప్రభుత్వ అధికారులతో కలిసి పెన్షన్ పంపిణీలో పాల్గొనడం ఎంతో సంతోషకరమని, ఈ సందర్భంగా పెన్షన్ దారుల కళ్లల్లో కనిపించిన ఆనందమే తమకు నిజమైన సంతృప్తిని కలిగించిందని గుబ్బల మూర్తి తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజంగా పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయనడానికి ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అభివృద్ధి కి భక్తుల విరాళం




**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 31:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వారి దేవస్థానం శని త్రయోదశి సందర్భంగా శ్రీ స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఖండవిల్లి సీతారామాచార్యులు, వాడపల్లి శేషాచార్యులు, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు ఆలయ సన్నిధిలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి విరాళం అందించారు. కిర్లంపూడి గ్రామానికి చెందిన పెదిరెడ్డి దియాక్ష్, సహాన, తన్వి 10,116 రూ విరాళంగా సమర్పించారు.
అలాగే రాజమహేంద్రవరం వల్లూరిపల్లి నాగమల్లేశ్వరరావు, జ్యోతి ప్రమీల దంపతులు 10,800 రూ, ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం రూ.5,116లు వెరసి మొత్తం రూ.15,916 లు విరాళంగా సమర్పించారు. వీరిని ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ కార్య నిర్వహణ అధికారి బి వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటం శేష వస్త్రంతో సత్కరించారు.



## పింఛన్ల పంపిణీ పరిశీలించిన ఎంపీడీవో హరికృష్ణ సత్యారెడ్డి



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి 31**
కూటమి ప్రభుత్వం ప్రతినెల క్రమం తప్పకుండా ఎంతో ప్రతిష్టాత్మకంగా అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్న అందిస్తున్న పింఛన్లను కార్యక్రమం మండల పరిధి పి, నాయకంపల్లి గ్రామంలో పంపిణీ చేశారు. స్థానిక ఎంపీడీవో హరికృష్ణ సత్యారెడ్డి గ్రామంలో పర్యటించి పింఛన్లు పరిశీలించి అందుతున్న విధానాన్ని స్వయంగా అక్కడి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు పంపిణీ చేస్తున్న సిబ్బంది లబ్ధిదారుల పట్ల ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు అలాగే పింఛన్ల సొమ్ములో ఏమైనా కోతలు విధిస్తున్నారా అనే విషయాలపై లబ్ధిదారులతో మాట్లాడారు పింఛన్ల పంపిణీలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని పింఛన్దారులకు సూచించారు. అలాగే మండలంలో పింఛన్లు పంపిణీ చేసే సిబ్బంది నూటికి నూరు శాతం ఇచ్చిన తేదీలో పంపిణీ చేయాలని లేనిపక్షంలో మరుసటి రోజు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు ప్రస్తుతం మండలంలో పింఛనుదారులు ఉండగా8,316 ఉండగా శనివారం సాయంత్రం నాటికి 90 శాతం మందికి పింఛన్లు అందించినట్లు పేర్కొన్నారు మిగిలిన వారికి సోమవారం నాడు పంపిణీ చేస్తామని వెల్లడించారు.

## పవిత్ర కౌసిక్ నది ప్రక్షాళనకు నోచుకోని అధికార యంత్రాంగం

### ఏడు సంవత్సరాలుగా ఫిర్యాదులకే పరిమితమైన చర్యలు



**కొత్తపేట,పెన్ పవర్, జనవరి31;**
ఎంతో చరిత్ర, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన పవిత్ర కౌసిక్ నది నేడు మురికి నీటి వాగులా మారి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది.గత ఏడు సంవత్సరాలుగా కౌసిక్ నది ప్రక్షాళన, అక్రమ నిర్మాణాల తొలగింపు కోసం"నేను సైతం టీం ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త కుదుపూడి విష్ణుమూర్తి అనేకసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం.
చివరకు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన కొత్తపేట పంచాయతీ సెక్రటరీ దాసరి వెంకటేశ్వరరావు అక్రమదారులకు నోటీసులు జారీ చేసి, ఒక వారం రోజుల్లో నిర్మాణాలు ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే కొత్తపేట ఆర్డీఓ శ్రీకర్ ప్రత్యేక దృష్టి సారించి నదిలో పూడికతీత పనులు ప్రారంభించారు.అయితే అక్రమదారుల నుంచి వ్యతిరేకత ఎదురవడంతో పూడికతీత పనులు మధ్యలోనే నిలిచిపోయాయి.ఈ విషయమై మరోసారి నేను సైతం టీం వ్యవస్థాపకుడు కుదుపూడి విష్ణుమూర్తి ఫిర్యాదు చేసినప్పటికీ,ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం కనిపించలేదు.అధికారులు నిర్లక్ష్యం
కొనసాగుతుండటంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.
నేటి పరిస్థితుల్లో కౌసిక్ నది పూర్తిస్థాయిలో డ్రైనేజీగా మారిపోయింది.సుమారు వందకు పైగా సెప్టిక్ ట్యాంకుల మలినాలు నదిలోకి విడుదలవుతుండగా,నది ఇరువైపులా ఉన్న చికెన్, మటన్ దుకాణాల వ్యర్థాలు నేరుగా కౌసిక్లో కలుస్తున్నాయి. అంతేకాకుండా కొత్తపేట గ్రామంలోని అన్ని డ్రైనేజీలు కౌసిక్ నదిలోకే చేరి, చివరకు పలివెల పంట కాలువల్లోకి మురికి నీరు కలుస్తుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.
కౌసిక్ నది ఇరువైపులా సుమారు 250 అక్రమ నిర్మాణాలు ఉండగా,వాటికి విద్యుత్ కనెక్షన్లు కల్పించడం,అందులో 198 నిర్మాణాలకు ఇంటి పన్నులు వసూలు చేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది. సుమారు రూ.29 లక్షల వ్యయంతో చేపట్టిన శుభ్రత పనులు మధ్యలోనే ఆపివేయడంతో,అధికారులు లంచాల కారణంగా అభివృద్ధి పనులను నిలిపేశారా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.
నది అపరిశుభ్రత కారణంగా చుట్టుపక్కల ప్రజలే కాకుండా గ్రామంలోని ప్రజలు కూడా దోమల కాటుకు గురై అనేక రోగాల బారిన పడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు మేల్కొని అక్రమ నిర్మాణాలను తొలగించి, కౌసిక్ నదిని శుభ్రం చేసి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని సామాజిక కార్యకర్తలు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## కోలంక గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన - మంత్రి సుభాష్

**కాజులూరు, పెన్ పవర్,జనవరి 31:**కాజులూరు మండలం కోలంక గ్రామంలో సీసీ రోడ్డుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రిశ్వంత్ రాయ్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షుడు బొండా వెంకట నరసింహ నాయుడు, డీసీ లకాని కృష్ణ చైతన్య, గ్రామ సర్పంచ్ గుబ్బల మౌనిక, ఎంపీడీవో జే.రాంబాబు, వెలుగుబంట్ల శ్రీను, మేడిశెట్టి శంకర కృష్ణ, దాట్ల చిన్న బుచ్చి వెంకటపతి రాజు, సిరిగినేడి చంద్రబాబు నాయుడు, బొండా ఫణీంద్రతో పాటు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో శని త్రయోదశి వైభవం





**తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు**

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 31:**కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో శని త్రయోదశి సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. శనివారం వేకువజాము నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తడంతో క్షేత్రం భక్తిశ్రద్ధలతో కిటకిటలాడింది.


శని త్రయోదశి సందర్భంగా భక్తులు వేకువజాము మూడు గంటల నుంచే తలస్నానాలు ఆచరించి, సాంప్రదాయ దుస్తులు ధరించి, ఏడు వారాల వెంకన్న జపంతో స్వామివారి ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణలు నిర్వహించారు. “గోవిందా... గోవిందా...” అంటూ నామస్మరణ చేస్తూ స్వామివారి నిలువెత్తు దర్శనం చేసుకున్నారు.

ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన క్యూలైన్ ద్వారా భక్తులు క్రమబద్ధంగా వేచి ఉండి, గంటన్నర వ్యవధిలోనే శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారి వసంత మండపంలో కరుణాకటాక్షం పొందారు. భక్తులకు రుచికరమైన భోజనం అందించే ఉద్దేశంతో ఆలయ సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు స్వయంగా భోజనశాలను పర్యవేక్షించారు. స్వామివారి అన్నప్రసాదాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో స్వీకరించారు.

ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు తెలిపారు. సాయంత్రం ఆలయ సన్నిధిలో విశాఖపట్నానికి చెందిన శ్రీదేవి వేద గాయత్రి కళా క్షేత్రం వారిచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శని త్రయోదశి వేడుకలతో వాడపల్లి వెంకన్న క్షేత్రం ఆధ్యాత్మిక వైభవంతో వెలిగిపోయింది.







## ఆదిత్య యూనివర్సిటీలో విజయవంతంగా ముగిసిన ఐ.ఓ.టీ వర్క్‌షాప్



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి ,31:**గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ నుండి 31వ తేదీ శనివారం వరకు నిర్వహించిన ఐదు రోజుల ఐఓటీ వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసినట్లు డిప్యూటీ ప్రో చాన్సలర్ డా ఎం శ్రీ నివాస రెడ్డి తెలిపారు.

ఈ వర్క్‌షాప్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నుండి డి. శశి కిరణ్ రిసోర్స్ పర్సన్‌గా హాజరై, ఐఓటీ మౌలికాంశాలు, స్మార్ట్ డివైసులు, కనెక్టెడ్ సిస్టమ్స్, రియల్-టైమ్ అప్లికేషన్లు మరియు హ్యాండ్స్-ఆన్ ప్రాక్టికల్ శిక్షణపై విద్యార్థులకు విశేష అవగాహన కల్పించారు.

ఐదు రోజులపాటు జరిగిన ఈ వర్క్‌షాప్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన సుమారు 70 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు ఐఓటీ సాంకేతికతలో ప్రాయోగిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన స్మార్ట్ సొల్యూషన్ల రూపకల్పనపై స్పష్టమైన అవగాహన పొందారని సి.ఎస్.ఇ విభాగాధిపతి డా. టి. సుధారాణి తెలిపారు.

ఈ ముగింపు కార్యక్రమంలో డిప్యూటీ ప్రో-చాన్సెలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్-చాన్సెలర్ డా. ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్-చాన్సెలర్ (అకాడమిక్స్) డా. ఎస్. రమాశ్రీ, ప్రో వైస్-చాన్సెలర్ (ఇంజనీరింగ్ అండ్ సైన్సెస్) డా. ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అసోసియేట్ డీన్ డా. ఎం.వి. రాజేష్, కోఆర్డినేటర్ డా. కె. నాగరాజు మరియు సి.ఎస్.ఇ విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణపై కలసికట్టుగా పని చేద్దాం




**- మెరైన్ ఇన్‌స్పెక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి**

**కాకినాడ , పెన్ పవర్, జనవరి 31:**కాకినాడ ఆదిత్య డిగ్రీ మరియు మపీజీ కళాశాలలో మెరైన్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌తో పాటు వివిధ రక్షణ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు. మెరైన్ డిపార్ట్‌మెంట్ ఉత్తర్వుల మేరకు కాకినాడ అటవీ శాఖ, ఇండియన్ కోస్ట్ గార్డ్, నేవీ, ఎస్పీఎఫ్ తదితర రక్షణ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. వ్యసనాలకు దూరంగా ఉండాలి -- డాక్టర్ నాయుడు

ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు వ్యసనాలకు బానిస కాకూడదని, దేశ ప్రగతికి దోహదపడాలని, లక్ష్యసాధనకే కృషి చేస్తూ తల్లిదండ్రులకు గర్వకారణంగా మారాలని సూచించారు.

యువతే లక్ష్యం -- అప్రమత్తంగా ఉండాలి

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మెరైన్ ఇన్‌స్పెక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గంజాయి నిర్మూలన, సముద్ర తీర ప్రాంతాల్లో పాటించవలసిన నియమాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

అన్యులతో సన్నిహిత సంబంధాలు పెట్టుకోవద్దని, ఆశ చూపించే వారిని నమ్మవద్దని, తల్లిదండ్రులే ప్రధానమని సూచించారు. మత్తు పదార్థాల కేసులకు సంబంధించిన శిక్షలు, 1972 టోల్‌ఫ్రీ నంబర్ ప్రాధాన్యతను వివరించారు. యువతే లక్ష్యంగా మాదకద్రవ్యాల వాడకం జరుగుతోందని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మత్తు పదార్థాల వాడకం వ్యక్తిగతంగానే కాక కుటుంబాలకు కూడా తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని పేర్కొంటూ ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని చెప్పారు. విద్యార్థులు తమ లక్ష్యాలను వదలకుండా ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అభినందనలు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టీ. తేజేశ్వరరావును, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను పోలీసు అధికారులు అభినందించారు. వివిధ శాఖల అధికారుల హాజరుఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీమతి బి.ఎస్. పద్మజ, మెరైన్ ఎస్ఐ సురేష్, ఇండియన్ నేవీ ఆఫీసర్ సంజీవ్ కుమార్, ఇండియన్ కోస్ట్ గార్డ్ ఆఫీసర్ బల్జిత్, ఎస్పీఎఫ్ ఏఎస్ఐ పి. శాంతి ఈశ్వరరావు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పాల్గొన్న రక్షణ శాఖల విభాగాలను, ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు.

### బ్యాగులు పడిపోయినవి

## దొరికిన వారు స్వచ్ఛందంగా ఇవ్వండి

**బహుమతి ప్రకటించిన సీఐ వైఆర్కె శ్రీనివాస్**

**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 31:**బస్సులో ప్రయాణం చేస్తుండగా మార్గమధ్యలో బ్యాగ్ జారిపోయినట్లు కేసు నమోదు చేయడం జరిగిందని జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత రాత్రి శుక్రవారం 30 తేదీన రాత్రి నర్సీపట్నం గ్రామానికి చెందిన ఒక ఆసామి తన భార్యతో సహా తునిలో స్మార్ట్ బస్ ట్రావెల్స్ బస్సు ఎక్కి హైదరాబాదు వెళుతూ ఉండగా, మార్గమధ్యశీ లో బస్సు యొక్క సైడ్ డిక్కీకొంకెం ఊడి పోవడం తో డిక్కీలో పెట్టిన లగేజీ మూడు బ్యాగులు మార్గమధ్యంలో రన్నింగ్ లో పడిపోయినట్లు, గండేపల్లి మండలం మల్లేపల్లి పరిసర ప్రాంతాల్లో పడిపోయిన మూడు బ్యాగ్లో ఒక బ్యాగ్ దొరికినట్లు, మిగిలిన రెండు బ్యాగులు హైవే మీద పడిపోయినవి దొరకలేనట్లు, పోయిన బ్యాగ్ లో విలువైన వస్తువులు మరియు డాక్యుమెంట్లు ఉన్నట్లు, ఫిర్యాదు చెప్పిన దాని ప్రకారం కొంతమంది పై నిఘా ఉంచడం జరిగింది. దాని ప్రకారము బ్యాగు తీసిన వాళ్ళు స్వచ్ఛందంగా తీసుకొని రావాలని మరియు ఆ ఆ బ్యాగ్ల యొక్క ఆచూకీ తెలిసిన యెడల తక్షణమే గండేపల్లి ఎస్సై శివ నాగబాబు (9440904841) మరియు జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ (9440796529) తెలియపరిచిన ఎడల, వారికి తగిన బహుమతి ఇవ్వబడును అని తెలియజేశారు.

## పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అనువుగా గ్రంథాలయాల అభివృద్ధి

**మూతపడ్డ బుక్ డిపాజిట్ సెంటర్లను తిరిగి ప్రారంభించిన చైర్మన్ భూపతి రాజు**




**కాకినాడ, పెన్ పవర్ -- జనవరి 31:**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ 2026--27 బడ్జెట్ సమావేశం శనివారం కాకినాడ జిల్లా గ్రంథాలయంలో చైర్‌పర్సన్ భూపతి రాజు ఈశ్వర్ రాజు వర్మ అధ్యక్షతన జరిగింది. పంచాయతీ, పాఠశాల విద్య, సమాచార పౌర సంబంధాలు, వయోజన విద్య శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

సమావేశానికి ముందు పెన్షనర్లు చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. నాలుగు బుక్ డిపాజిట్ సెంటర్ల పునఃప్రారంభం. గతంలో మూతపడ్డ నాలుగు బుక్ డిపాజిట్ సెంటర్లను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించిన కమిటీ, అక్కడ పనిచేసే సిబ్బందికి నియామక పత్రాలు అందజేసింది. పెద్దాపురం సబ్ జైలు, రాజమండ్రిలోని ఆర్యాపురం, తుని మండలం తేటగుంట, కూనవరం మండలం జగ్గవరం ప్రాంతాల్లోని కేంద్రాలను పునఃప్రారంభించారు.

రూ. 39 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం

జిల్లా గ్రంథాలయ సూపరింటెండెంట్ ఎం. శ్రావ్య 2026--27 బడ్జెట్‌కు సంబంధిం చిన వివిధ శీర్షికల కింద కేటాయింపు లను సభకు వివరించారు. మొత్తం రూ. 39 కోట్ల అంచనాల బడ్జెట్‌కు ఆమోదం లభించింది. కొత్త పుస్తకాల కొనుగోలుకు బడ్జెట్ పెంపు

ఈ సందర్భంగా చైర్మన్ భూపతి రాజు మాట్లాడుతూ, గతంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఏటా రూ. 10 లక్షలతో కొత్త పుస్తకాలు కొనుగోలు చేయడానికి బడ్జెట్ ఉండేదని, పాఠకుల అభ్యర్థన మేరకు ఆ మొత్తాన్ని రూ. 15 లక్షలకు పెంచి ఆమోదించినట్లు తెలిపారు. గత పాలకుల వల్ల ఏవైనా తప్పిదాలు జరిగి ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటిపై పరిశీలించి బాధితులకు న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు.

గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకువస్తాం. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అధికారులను సమన్వయం చేసుకుంటూ గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు సిబ్బంది సమిష్టిగా పనిచేయాలని సూచించారు. విశ్రాంత ఉద్యోగుల పెన్షన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని, వివిధ గ్రంథాలయాల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపుతామని చెప్పారు. రూ. 5.48 కోట్ల సెస్ బకాయిలువివిధ పంచాయతీల నుంచి గ్రంథాలయాలకు రావాల్సిన సెస్ బకాయిలు కాకినాడ జిల్లాలో సుమారు రూ. 5.48 కోట్లుగా ఉన్నాయని వెల్లడించారు. వాటి వసూళ్లను పంచాయతీ అధికారులు పర్యవేక్షించా లని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాలను పాఠకులకు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అధికారులు, సిబ్బంది హాజరు

ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఏఈఐఈ సీ. బాబురావు, జిల్లా విద్య, పంచాయతీ, వయోజన విద్య శాఖల ఉపసంచా లకులు, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పోలంకి నాగరాజు, డిప్యూటీ లైబ్రేరియన్ కిషోర్, వివిధ గ్రంథాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మాజీ మంత్రులపై టిడిపి మూకలు జరిపిన దాడులు హేయమైన చర్య.

**-మండిపడ్డ మాజీమంత్రి ముద్రగడ**



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 31**:ఆంధ్రప్రదేశ్ లో గత 24 గంటల్లో ఇద్దరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రులపై తెలుగుదేశం మూకలు దాడులు చేయడం హేయమైన చర్య అని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం మాజీ మంత్రి, బీసీ నాయకురాలు విడదల రజనిపైనా, శనివారం మాజీమంత్రి అంబటి రాంబాబుపైనా తెలుగు దేశం రౌడీ మూకలు దాడికి ప్రయత్నించడం అత్యంత దుర్మార్గ చర్యలని ముద్రగడ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓటు వేసి గెలిపించింది ప్రతిపక్షాలను, అమాయక ప్రజలను దండించమని, దాడులు చేయమని కాదన్నారు. ఈ వాస్తవాన్ని అధికారంలో ఉన్న ప్రభుత్వ పెద్దలు గమనించుకోవాలని ముద్రగడ వ్యాఖ్యానించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని పదే పదే చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు ఈరోజు తమకు అధికారం ఉందని ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయిస్తున్నారు. అధికారం శాశ్వతం కాదు రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి పీఠం మారినప్పుడు ఇప్పుడు దాడులు చేస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను భవిష్యత్తులో మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి తిరిగి దాడులు జరిపితే అప్పుడు తమ కార్యకర్తల గతి ఏంటి అనే ఆలోచన సీనియర్ ముఖ్యమంత్రిగా మీరు ఎందుకు చేయరని ముద్రగడ చంద్రబాబును ప్రశ్నించారు . అధికార పార్టీ పాలన సవ్యంగా లేనప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు ,నాయకులు ,సమస్యలపై ఆందోళనలు చేసి నిరసన తెలియజేసుకునే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. తమరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఇటువంటి కార్యక్రమాలు చేయలేదా అని చంద్రబాబును ప్రశ్నించారు. రాష్ట్రం మీ ఎస్టేట్ కాదు. ప్రజలు బానిసలు కాదన్నారు. మిమ్మల్ని మీ పార్టీని నమ్ముకున్న వారిని మీరు ఎల్లప్పుడూ కాపాడగలరా అని ప్రశ్నించారు. రాక్షస పాలన మీరు జరిపితే అదే తరహా పాలన మీతో పాటు మీ పార్టీ నాయకులు కార్యకర్తలు చవి చూడవలసి వస్తుందన్నారు. బ్రిటిష్ పాలనలో కూడా ఇప్పుడు మీరు చేస్తున్న పరిపాలన తీరు జరిగిన దాఖలాలులేవన్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్య పద్ధతిగా పరిపాలన సాగించండి. లేనిపక్షంలో ప్రజలు తిరగబడితే పరిస్థితి ఏంటో ఆలోచన చేయండని ముద్రగడ పద్మనాభం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి హితవు పలికారు.

# నవాబుపేట నూరు శాతం ఇంటి పన్నుల వసూళ్లు






- జిల్లాలో ప్రధమ స్థానం
- ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు

**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 31;**గ్రామపంచాయతీ ఇంటి పన్నుల వసూళ్లలో ఎలాంటి అవతావకలకు తావు లేకుండా ఆ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్లైన్ చెల్లింపు విధానం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ప్రతి ఇంటిజమానికి ఒక ప్రత్యేక అసెస్మెంట్ నెంబర్ కేటాయించి నేరుగా చెల్లింపు జరిపే ఈ విధానం 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టారు. అయితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం నవాబుపేట గ్రామం నూరు శాతం ఆన్ లైన్ లో పన్నులు వసూలు చేసి జిల్లాలో ప్రధమ స్థానంలో నిలిచింది. గ్రామం చిన్నదైనప్పటికీ అందర్నీ ఒప్పించి ఇలా వసూలు చేయగలిగారు. ఆ గ్రామ పంచాయతీ గ్రేడ్-4 కార్యదర్శి వాతాడ హనుమ ఈ పన్నుల వసూళ్ళలో కీలక పాత్ర పోషించారు. 318 ఇల్లు గల ఆ గ్రామంలో ఈ ఏడాది ఇంటిపన్ను డిమాండ్ రూ.2,06,560 కాగా అంతకు ముందు సంవత్సరాల బకాయిలు మరో రూ. 52,711 ఉన్నాయి. మొత్తం ఈ సొమ్ము రూ.2,59,271 లను జనవరి 8 నాటికే వసూళ్లు చేశారు. అందుకనే గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆ గ్రామాన్ని ఉత్తమ పంచాయతీగా ఎంపిక చేసారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శి హనుమ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. అయితే ఆ గ్రామ సర్పంచ్ సూరంపూడి ముత్యాలమ్మ ఈనెల ఆరున అనారోగ్యంతో మృతి చెందారు.ఉప సర్పంచ్ నూకపెయ్య సురేఖ కు ఇంచార్జ్ సర్పంచ్ బాధ్యతలు ఇవ్వనున్నారు.ఇది ఎలా ఉండగా నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేసి జిల్లాకే ఆదర్శంగా నిలిచిన పంచాయతీ కార్యదర్శి హనుమను ఉపసర్పంచ్ సురేఖతోపాటు మాజీ సర్పంచ్ బొక్కా గురుచంద్ర స్వరూప్, గ్రామ టిడిపి,జనసేన అధ్యక్షులు నామాల సత్తిబాబు,సూరంపూడి ఆనంద్,ఎంపీడీవో ఏ. రాజు, డిప్యూటీ ఎంపిడివో (జిఎస్డబ్ల్యుఎస్) వీర్రాజు తదితరులు అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేసిన వంటిపల్లి సతీష్



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 31;**మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన బుంగ కిట్టయ్య భార్య నాగమణి (60) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఫిబ్రవరి 1వ తేదీన అందించవలసిన పెన్షన్ డబ్బులు నేడు ఆదివారం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ముందుగానే పంపిణీ చేస్తున్నారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు గ్రామ సచివాలయం సిబ్బంది శనివారం తెల్లవారుజాము నుంచే స్థానిక కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు అందజేస్తున్నారు. ఇదే తరుణంలో నాగమణి పెన్షన్ డబ్బులు అందుకోవాల్సి ఉండగా తెల్లవారుజామునే మృతి చెందారు.కుటుంబ సభ్యుల ఆర్థిక స్థితిగతులు అంతంత మాత్రమే. అయితే విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ కోనసీమ జిల్లా పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి, సీనియర్ నాయకుడు, పిఏసిఎస్ అధ్యక్షుడు వంటిపల్లి సతీష్ కుమార్ ఆమె దశదినకర్మకు 4 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. తెలుగుదేశం పార్టీ పేదలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో లంక వినయ్ కుమార్,వేమగిరి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో స్కూల్ పిల్లలను అధికంగా తరలిస్తున్న ఆటోలపై స్పెషల్ డ్రైవ్

- నిబంధనలు ఉల్లంఘించిన ఆటోలను ఆర్టీఓ అధికారులకు అప్పగించిన ట్రాఫిక్ పోలీసులు





**కాకినాడ పెన్ పవర్,జనవరి 31:**కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు, ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్ పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు స్కూల్ పిల్లలను, ప్రయాణికులను పరిమితికి మించి తరలిస్తున్న ఆటోలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా నిబంధనలు అతిక్రమించిన ఆటోలను ట్రాఫిక్--1 పోలీస్ స్టేషన్కు తరలించి, జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు.అనంతరం సంబంధిత వాహనా లను రోడ్డు రవాణా శాఖ అధికారులకు తదుపరి చర్యల కోసం అప్పగించారు.డ్రైవర్లకు ఇచ్చిన కీలక సూచనలుట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు ఈ సూచనలు చేశారు.ఆటోల్లో 3ం1 పరిమితికి మించి ప్రయాణికులను, 6ం1 కంటే ఎక్కువగా స్కూల్ పిల్లలను ఎక్కించరాదని.ఆటో కుడివైపు భాగాన్ని ఐరన్ గ్రిల్స్తో పూర్తిగా క్లోజ్ చేయాలని.స్కూల్ ఆటోల బయట భాగాల్లో బ్యాగులు వేలాడ దీయరాదని.వెనుక డోర్ ఓపెన్ చేసి ప్రయాణికులను కూర్చో బెట్టరాదని. డ్రైవర్కు ఎడమ, కుడి వైపుల ప్రయాణి కులను కూర్చోబెట్టుకొని వాహనం నడపరాదని.డ్రైవింగ్ సమయంలో తప్పనిసరిగా యూనిఫారం ధరించి డ్రైవింగ్ లైసెన్స్,వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని.వాహనాన్ని ఎక్కడపడితే అక్కడ నిలపరాదని, మితిమీరిన వేగంతో నడపరాదని. ప్రభుత్వం జారీ చేసిన నెంబర్ ప్లేట్లు మాత్రమే వాడాలని. ఆటోకు ఇరువైపులా సైడ్ మిర్రర్లు తప్పనిసరిగా ఉండాలని.ఆటోల పర్మిట్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్సుల తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అధికారుల పాల్గొనడంఈ కార్యక్రమంలో ట్రాఫిక్--1 సీఐ ఎన్. రమేష్, 1 టౌన్ సీఐ నాగ దుర్గారావు, 3 టౌన్ సీఐ సత్యనారాయణ,పోర్ట్ సీఐ సునీల్ కుమార్, ఆర్టీఓ అధికారులు హరినాథ్ రెడ్డి, గౌరీ శంకర్, ట్రాఫిక్--1 పోలీసులు, ఎస్ఐ శంకర్, పి. కిషోర్ కుమార్, సీహెచ్ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.?

## రామచంద్రాపురంలో భారీ అన్నదానం.

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుమ్మలపల్లి సాయిచందు



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 31:**కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.సర్పంచ్ తుమ్మలపల్లి సాయిగుణ శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహా అన్నదాన కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రమింగ్ కమిటీ వైస్ చైర్మన్ తుమ్మలపల్లి సాయిచందు పాల్గొని భక్తులకు భోజనాలు వడ్డించారు.ముందుగా తుమ్మలపల్లి సాయిచందు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, రేవూరి శ్రీను, కొలమూరు బుజ్జి, కాయల మణికంఠ, పాలెం బాబీ, ఆలయ కమిటీ మరియు తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంలో జోరుగా సంక్షేమం--అభివృద్ధి



- పారదర్శకతతో పెన్షన్ల పంపిణీ
- ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ,పెన్ పవర్ జనవరి 31:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్రా భివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తున్నదని,పారదర్శక విధానాలతో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్నదని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు తెలిపారు.శనివారం నగరంలోని 26వ డివిజన్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,ఎమ్మెల్సీ సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్తో కలిసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల సొమ్మును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 'సూపర్ సిక్స్' కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తోందన్నారు. గత 18 నెలలుగా ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా పెన్షన్ల పంపిణీ జరుగుతోందని,నెల మొదటి తేదీ ఆదివారం లేదా పండుగ రోజు పడితే ముందుగానే లబ్ధిదారులకు అందజేయడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం, దీపం 2.0 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు వంటి సంక్షేమ పథకాలతో పాటు అనేక అభివృద్ధి పనులను ఏడాదిన్నర కాలంలోనే పూర్తి చేసి సుపరిపాలన అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, డివిజన్ ఇన్చార్జ్ సంఘాని నాగూర్, ఎండీ అన్సర్,నూకరాజు, సంఘాని గంగాధర్, పాలెపు రాజు, కొల్లు ప్రకాష్, ఓలేటి ఆదినారాయణ, పి. ధర్మారావు, ఓలేటి సీత, పూజారి రమ్యశ్రీ, వి. ధర్మారావు, బొడ్డు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం దేవుణ్ణి వాడుకోవడం దురదృష్టకరం.

-కోట్లాది మంది హిందువులకు కూటమి నేతలు బహిరంగ క్షమాపణ చెప్పాలి.
-కూటమి నేతలకు మంచి బుద్ది ప్రసాదించాలని
సత్యదేవుని సన్నిధిలో ముద్రగడ గిరిబాబు ప్రత్యేక పూజలు.



**కిర్లంపూడి,పెన్ పవర్,జనవరి 31:**కూటమి నేతలు రాజకీయ లబ్ధి కోసం దేవుణ్ణి వాడుకోవడం దురదృష్టకరమని,కలియుగ దైవం ?తిరుమల,తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి పవిత్ర లడ్డూ ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,కూటమి నేతలు చేస్తున్న విష ప్రసారాలు ఇప్పటికైనా ఆపాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. అసత్య ప్రసారాలు ఆపి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు కూటమి నేతలు బహిరంగ క్షమాపణలు చెప్పాలని గిరిబాబు డిమాండ్ చేసారు.తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందనే ప్రచారంలో వాస్తవం లేదని కోర్టులో సమర్పించిన చార్జిషీట్ ద్వారా స్పష్టమవుతున్నా,కూటమి నేతలు ఇంకా విష ప్రచారాన్ని కొనసాగించడం దురదృష్టకరమన్నారు.శనివారం మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి తొలి పావంచ వద్ద కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల మనోభావాలతో ఆడుకుంటూ, రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ఆడుతున్న కూటమి నేతలకు ఆ సత్యదేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని గారిబాబు వేడుకున్నారు.రాజకీయాల కోసం దేవుడిని, దేవుడి ప్రసాదాన్ని అపవిత్రం చేస్తున్న వారి కుట్రలను ప్రజలందరూ గమనించాలని ఈ సందర్భంగా గిరిబాబు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన..



**పుల్లేటికుర్రులో ఎన్టీఆర్ భరోసా కోలాహలం**
**వృద్ధుల దీవెనలే ప్రభుత్వానికి శ్రీరామరక్ష:**
**-టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం**

**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 31:** రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఆశయమని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.? ఈ సందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం గారు లబ్ధిదారులతో నేరుగా ముచ్చటిస్తూ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం సెలవు దినం కావడంతో, అవ్వాతాతలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక రోజు ముందుగానే పింఛన్ సొమ్మును మీ చేతుల్లో పెట్టాలని ఆదేశించారు. ప్రజల సౌకర్యమే మా మొదటి ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. వికలాంగులు, వృద్ధుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, వారికి ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా పథకాలను వర్తింపజేస్తామని స్పష్టం చేశారు.?అనంతరం, గ్రామంలోని పలు వీధుల్లో కాలినడకన తిరుగుతూ లబ్ధిదారులకు పింఛన్ నగదును అందజేశారు. వృద్ధులు రెడ్డి సుబ్రహ్మణ్యం ను ఆప్యాయంగా పలకరిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కో కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గూడాల ఫణి, రవణం రాము, పుల్లేటికుర్రు గ్రామసభ అధ్యక్ష కార్యదర్శులు పబ్బినీడి రాంబాబు దొమ్మేటి సురేష్, పెదపూడి శ్రీనివాసరావు మందా రాజేష్, మరియు కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచిన గోడౌన్లను పరిశీలిన



– జిల్లా రెవెన్యూ అధికారి కె మాధవి

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 31:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా రెవెన్యూ అధికారి కె మాధవి ఎన్నిక ల సంఘం ఆదేశాల మేరకు భద్రత చర్యలను రెవెన్యూ, ఎన్ని కలు, పోలీస్ శాఖల అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల మూడో అంతస్తునందు భద్రపరి చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం తనిఖీల్లో భాగంగా ఈవీ ఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆమె అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈవీఎంల భద్రత లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనల పట్ల అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని ఆమె ఆదేశించారు. రక్షణ, భద్రతకు చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈవీఎంల గోదాము చుట్టూ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ వి సుభాష్, కలెక్టరేట్,ఎన్నికల డిప్యూ టీ తహసీల్దార్ శివరాజ్ ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# బీజేపీ ఆధ్వర్యంలో విబిజీ రాంజీ కమిటీల నియామకం - గ్రామాభివృద్ధే లక్ష్యం




**ముమ్మిడివరం/రామచంద్రపురం పెన్ పవర్, జనవరి 31:**భారతీయ జనతా పార్టీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం వి.బి.జి. రాంజీ జిల్లా కార్యశాల సమావేశాన్ని ముమ్మిడివరం మండలం సిహెచ్. గున్నేపల్లి రామాలయ ప్రాంగణంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిల్డ్రన్స్ కమిటీ చైర్మన్ వేటుకూరి సూర్య నారాయణ రాజు హాజరయ్యారు.ప్రతి మండలంలో త్రీ మెన్ కమిటీలుఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి మండలం నుంచి వి.బి.జి.రాంజీ త్రీ మెన్ కమిటీలను నియమించినట్లు తెలిపారు.ఈకమిటీలు ప్రతి గ్రామంలో విబిజీ రాంజీ పథకం ఉపయోగాలు, గ్రామాల అభివృద్ధి, రైతులకు కలిగే లాభాలను ప్రజలకు వివరించనున్నాయని చెప్పారు.విబిజీ రాంజీపై వివరణముఖ్య అతిథి వేటుకూరి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ,వి.బి.జి. రాంజీ అంటే వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్‌గార్ ఏవం ఆజీవిక మిషన్ -- గ్రామీణ అని వివరించారు.గ్రామాల్లో అంగన్‌వాడీల నిర్వహణ,సిమెంట్ రోడ్ల నిర్మాణం, భవన నిర్మాణ కార్మికులకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ, మహిళలకు నూరు శాతం ఉపాధి కల్పించడం, మహిళా సాధికారత, గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఈ పథకాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామం వికసిత గ్రామంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ పథకాన్ని రూపొందించారని చెప్పారు.ప్రతిపక్షాల విమర్శలకు సమాధానంరాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ విబిజీ రాంజీపై ప్రతిపక్షాలు,ముఖ్యంగా కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ పథకం ద్వారా నిధుల వినియోగం పారదర్శకంగా జరుగు తుండటంతో అవకతవకలకు తావు లేకుండా పోయిందని, అందువల్ల కొందరికి ఇబ్బంది కలుగుతోందని వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రజలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమని అన్నారు.నేతల భారీ హాజరుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజి వేమ, విబిజీ రాంజీ జిల్లా కన్వీనర్ సలాది వీరబాబు,కొ--కన్వీనర్లు పి.వి.వి.ఎన్. రాజు, కటికిరెడ్డి తమ్మయ నాయుడు, చెల్లింగి త్రినాధ రావు, జిల్లా ఉపాధ్యక్షురాలు చిలకమర్రి కస్తూరి, జిల్లా ఉపాధ్యక్షులు మాలే శ్రీనివాస నగేష్, అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జి కర్రి చిట్టిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేషా హుస్సేన్, ఇళ్ల సత్యనారాయణ, ఆర్.వి. నాయుడు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వై. శకుంతల, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పసుపులేటి మహాలక్ష్మణరావు, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు గానాల కళ్యాణ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొపనాతి దత్తాత్రేయ, చీకరమిల్లి శ్రీనివాస్, జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, గోలకోటి వెంకటరెడ్డి, కోటిపల్లి సాయిరాం, 28 మండలాల అధ్యక్షులు, విబిజీ రాంజీ మండల కన్వీనర్లు, కో--కన్వీనర్లు, నామినేటెడ్ సభ్యులు, సొసైటీ, నీటి సంఘ, దేవాలయ డైరెక్టర్లు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్ధవంతంగా చేరాలన్నదే జిల్లా యంత్రాంగ లక్ష్యం



**-జిల్లా జాయిం ట్ కలెక్టర్ టి. నిశాంతి**

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 31:** ఎన్టీఆర్ భరోసాతో పేదలు, వైకల్యవంతులు, వృద్ధుల కు నెలవారి అందుతున్న ఆర్థిక సహాయంతో జీవనోపాధి సామాజిక భద్రత ఆర్థిక భద్రతకు అండగా నిలవాలని, జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి తెలిపారు. శనివారం స్థానిక ఆరువ వార్డు కామనగరువు సచివాలయం వన్ నందు 648 పింఛన్లకు గాను 5 మందికి సామాజిక భద్రతా పింఛన్ల ను ఆమె పంపిణీ చేశారు. పేద ప్రజల సామా జిక భద్రతే ప్రభుత్వ లక్ష్య మని ఎన్టీఆర్ భరోసా ద్వారా పేదల జీవన ప్రమా ణాలను పెంచడంతోపాటు, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. లబ్ధి దారులను స్వయంగా కలిసి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియ సంతృప్తి స్థాయిలను అడిగి తెలుసుకున్నారు లబ్ధి దారులను ఆత్మీయంగా పలకరిస్తూ సమస్యలు ఏవైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అవకతవకలకు తావులేకుండా అత్యంత పారద ర్శకత జవాబుదా రీతనం తో ప్రభుత్వ మార్గద ర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదా రుల ఇళ్లవద్దే అందిస్తున్న ట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తున్నామ న్నారు. ఫిబ్రవరి 1 వ తేదీ సెలవు కావడంతో ముందు రోజైన జనవరి 31 తేదీ శనివారం పింఛన్లు అందించడం జరుగుతోందన్నారు వివిధ క్యాటగిరీల పెన్షన్లకు సంబంధించి నిధులను లబ్ధిదారులకు అందజే యడం జరుగుతుందని తెలిపారు పింఛన్ల పంపిణీ లో అలసత్వం వహించిన అవకత వకలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. పింఛన్ల పంపిణీకి నిర్దేశించిన ఉద్యోగులు తమ పరిధిలోని గృహాల న్నింటికీ వెళ్లి మర్యాద పూర్వకంగా ఆత్మీయంగా పలకరించి సామాజిక భద్రత పింఛన్ల నిధులను పంపిణీ చేయా లన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ వాట్సప్ ఆధారిత సుపరిపాలన అందించాల న్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా అర్హులైన వృద్ధులు, వితం తువులు, దివ్యాం గులు, ఒంటరి మహిళలు మరి యు ఇతర లబ్ధిదా రులకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతోంద న్నారు.ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు సకాలంలో పారదర్శకంగా అందేలా జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు తీసు కుంటున్నారు. ప్రభుత్వ ఉద్దేశ్యం సమాజంలోని బలహీన వర్గాలకు భద్రత, గౌరవం నమ్మకాన్ని కల్పిం చడమేనన్నారు లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వరకు సమర్థవంతంగా చేరాలన్నదే జిల్లా యంత్రాంగం లక్ష్య మన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి రాజు సచివాలయ సిబ్బం ది పాల్గొన్నారు

# రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ అటించాలి

**జిల్లా రవాణా అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు**



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 31:** జాతీయ రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ జీవన శైలిలో భాగంగా మార్చుకోవాలని జిల్లా రవాణా అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక ఆర్టీసీ డిపో నందు రహదారి భద్రతా మానస ఉత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయన సభకు విచ్చేసిన అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగిస్తూ నెలపాటు కోనసీమ జిల్లాలో ముఖ్యంగా జాతీయ రహదారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేం దుకు నిర్వహించిన కార్యక్రమాలు విజయవంత మయ్యాయన్నారు. రహదారి దుర్ఘటనలు ప్రతి సంవత్సరం వేలాది జీవితాలను బలిగొంటున్నయన్నారు. రహదారి దుర్ఘటనలు జరిగి, అనేక కుటుంబాలు విషాదాన్ని ఎదుర్కొన్నాయన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ఉపయోగించడం, వేగ నియంత్రణ, మద్యం కార్యకలాపాలకు దూరంగా ఉండటం వంటి సాధారణ నియమాలు పాటిస్తే, మనం 80% దుర్ఘటన లను నివారించవచ్చు నన్నారు ఈ మాసంలో నిర్వహించిన అవగాహన శిబిరాలు, వాహన తనిఖీల ద్వారా చాలా మంది ప్రజలకు ఈ సందేశం చేరిందన్నారు. జిల్లాలో రహదారి భద్రతా కమిటీలు, పోలీస్ స్థానిక సంఘాల సమన్వయంతో మాసోత్స వాలు మరింత శక్తివంతంగా జరిగాయ న్నారు. ముఖ్యంగా, రైతులు, విద్యార్థులు, మరియు యువ భాగస్వాములుగా

మారడం ప్రశంస నీయమన్నారు, డ్రైవర్ల అందరూ ట్రాఫిక్ పట్ల అవగాహన పెంచుకొని అప్రమత్తతో డ్రైవింగ్ చేయా లన్నారు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను నివా రించాలన్నారు. డ్రైవర్ల అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి దురాలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. జిల్లాస్థా యిలో 15 ఉత్తమ డ్రైవర్ల కు, యాక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్లకు ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సత్క రించారు ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్లు పి. భాస్కర రావు డి. ఎల్. ఎన్. శర్మ తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛతే లక్ష్యంగా పనిచేయాలి- డిఎల్డిఓరాజేశ్వరరావు



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 31;**పల్లెల్లో స్వచ్ఛ లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని డిఎల్‌డిఓ రాజేశ్వరరావు అన్నారు. చింతలూరు, పినపళ్ళ గ్రామాల్లో శనివారం ఎంపిడివో ఎ.రాజు, డిప్యూటీ ఎంపిడివో ఎస్.వీర్రాజులతో కలిసి ఆయన క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. గ్రామ పంచాయతీలలో సిబ్బంది చేస్తున్న ప్రత్యేక యాప్‌లపైన, పారిశుధ్యంపైన కార్యదర్శులను ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ పచ్చదనం, పరిశు భ్రత కోసం చెత్త సంపద కేంద్రం, గ్రామ చెరువులు, రోడ్ల పరిసరాలు, డ్రెయినేజీ వ్యవస్థలోని సిల్ట్ తొలగింపులు పరిశీలించారు. సిల్ట్ తొలగింపు విధానాన్ని తనిఖీ చేశారు. జీవవైవిధ్యానికి ఆలం బనగా నిలిచే వివిధ రకాల మొక్కలను గ్రామ పరిధిలో నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా డ్రెయినేజీలను అనునిత్యం శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే డస్ట్ బిన్లలో తడి, పొడి చెత్త వేరువేరుగా గ్రామస్థులే తప్పకుండా సేకరించి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు వీరన్న చౌదరి, పోలరాజు, నేతలు వైట్ల శేషుబాబు, గన్ని వెంకట్రావు, వైట్ల గంగరాజు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్య సాధనతోనే విద్యార్థి దశ మొదలు కావాలి

**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 31;**ఏది సంపాదించాలన్న సాధన అవసరమని, అందుకే లక్ష్య సాధనతోనే విద్యార్థి దశ నుంచే ప్రారంభించి, ఆ దిశగా ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని ఓఎన్జిసి రాజమండ్రి చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) ఆర్.ఎస్.రామారావు విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన, మరో జనరల్ మేనేజర్ టీ.వీ.శేఖర్, చీఫ్ ఇంజనీర్ కిషోర్, సీనియర్ రీజనింగ్ ఫ్యాకల్టీ సంగీత ధనరాజులు ప్రసంగించారు. నిర్దిష్టమైన ప్రణాళిక బద్దంగా ఏదో ఒకటి ఉత్తమంగా సాధించాలనే ఆలోచనలతో చదవడం ఆరంభిస్తారన్నారు. అయితే అందుకు పరిపూర్ణమైన సంకల్ప బలంతో ఆలోచనలను అమలు చేయాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక రకమైన ఉత్తమ ప్రతిభ దాగి ఉంటుందన్నారు. ఆ రంగం వైపు వారిని ప్రోత్సహిస్తే ఉత్తమంగా రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవడం సుసాధ్యంగా వారు సూచించారు. అందుకు కటోరమైన దీక్షతో కష్టపడినప్పుడే ఫలితాలు వాటంతటవే వరిస్తాయని, ఆ విషయాన్ని గుర్తించి విద్యార్థి దశ నుంచి చదువుతోపాటు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ దిశగా ప్రయాణించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నల్లమిల్లి సురేష్ రెడ్డి, పినపళ్ళ సర్పంచ్ సంగీత సుభాష్, కాలేజీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి గారపాటి త్రిమూర్తులు, పలువురు నాయకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.




# అంగన్వాడీలకు మెడికల్ కిట్లు.



- చిన్నారులకు ప్రాథమిక చికిత్స.
- సీడీపీవో రమాదేవి

**అమలాపురం/అంబాజీపేట, ఎన్ పవర్, జనవరి 31:** అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స అందించేందుకు ప్రభుత్వం మెడికల్ కిట్లును సమకూర్చిందని శిశు సంక్షేమ శాఖ అమలాపురం ప్రాజెక్ట్ సీడీపీవో వైకెడి రమాదేవి తెలిపారు. ఒక్కొక్క కిట్టులో 11 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. చిన్నారులకు జ్వరం, గాయం కావడం, కళ్ళు ఎరుపు ఎక్కడం, చెవిపోటు, దురదలు, గజ్జి ,దగ్గు, జలుబు, నీళ్ల విరోచనాలు, కాలిన గాయాలు వంటి వ్యాధులు ప్రబలినప్పుడు వాటిని అంగన్వాడీ సిబ్బంది గుర్తించి మెడికల్ కిట్లో సమకూర్చిన మందుల ద్వారా ప్రాథమిక చికిత్స అందిస్తారని సీడీపీవో చెప్పారు. ఈ మందుల ద్వారా చిన్నారులకు వ్యాధి నయమవుతుందన్నారు. వ్యాధిని బట్టి చిన్నారులకు మందులు ఇచ్చేందుకు వీలుగా మందులు పెట్టెపై పూర్తి వివరాలు ఉంటాయన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా ఈ కిట్లును అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించడం జరిగిందన్నారు. అమలాపురం ప్రాజెక్టు పరిధిలో గల 235 అంగన్వాడీ కేంద్రాలకు ఈ మెడికల్ కిట్లును అందించడం జరుగుతుందని సీడీపీవో రమాదేవి చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లోని లబ్ధిదారులందరికీ పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందించడమే కాకుండా వారి ఆరోగ్య భద్రత కోసం కూడా మెడికల్ కిట్లును ప్రభుత్వం అందజేసిందని శిశు సంక్షేమ శాఖ అమలాపురం ప్రాజెక్టు అధికారిణి రమాదేవి తెలిపారు.

# ఆదిత్య యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసీ లో అవగాహన సదస్సు




**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 31:**గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య యూనివర్సిటీ -- స్కూల్ ఆఫ్ ఫార్మసీ లో "బేసిక్ లైఫ్ సపోర్ట్: హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ ఇన్ ఎమర్జెన్సీ రెస్పాన్స్" అనే అంశంపై రెండు రోజుల బేసిక్ లైఫ్ సపోర్ట్ (దీూా) వర్క్‌షాప్ కెరీర్ గైడెన్స్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్స్, కాకినాడ సహకారం తో విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్‌కు చెందిన వైద్య నిపుణుడు డా. ఉమా శంకర్ విద్యార్థులకు సి.పి.ఆర్, ప్రథమ చికిత్స మరియు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై ప్రాయోగిక శిక్షణ అందించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ డా. డి. సతీష్ కుమార్ డా. ఉమా శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రాణ రక్షణ నైపుణ్యాలను పెంపొందించడం లో ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. ఈ రెండు రోజుల వర్క్‌షాప్ ద్వారా మొత్తం 503 మంది విద్యార్థులు శిక్షణ పొందారు.

## కొర్లపాటి చంటి ని పరామర్శించిన వైసిపి నాయకులు



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 31:** కొర్లపాటివారిపాలెంకు చెందిన మాచవరం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్లపాటి చంటి తల్లి అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబాన్ని వైసిపి నాయకులు శనివారం పరామర్శించారు. చంటికి మనోధైర్యంకల్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనంపాటించారు. ఈ కార్యక్రమం లో పి. గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అంబాజీపేట మండల పార్టీ అధ్యక్షులు విత్తనాల శేఖర్ , కొర్లపాటి కోటబాబు, మట్టపర్తి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి




**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 31**: ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని శనివారం జగ్గంపేటలో సమ్మె గోడపత్రికలను ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మరుకుర్తి ఏసు, రాష్ట్ర కోశాధికారి గుబ్బల ఆదినారాయణమూర్తి ఆవిష్కరించారు. నాలుగు లేబరు కోడ్లను రద్దుకై సాగే నిరంతర పోరాటంలో కార్మిక వర్గం నిరంతరం పోరాడుతూనే ఉందని దొడ్డిదారిన కార్మికుల్లో చర్చ లేకుండా 26 కార్మిక చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం నాలుగు కోట్ల రూపంలో తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకు యాజమాన్యాలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తుందని ఆరోపించారు. ఫిబ్రవరి 12న జగ్గంపేటలో ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ఆందోళనకారులు మూసివేస్తారని యాజమాన్యాలకు ముందుగా నోటీసులు ఇస్తున్నామని నోటీసులు ఇచ్చిన తెరిసిన ప్రభుత్వ కార్యాలయాలను మూసివేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సైకిల్ షాప్ వర్కర్స్ యూనియన్, సామిల్ వర్కర్స్ యూనియన్, పెంకుల్ మిల్లు వర్కర్స్ యూనియన్ సభ్యులు తూర్పుగోదావరి జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాగుల రఘువులు, అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గ సభ్యులు గంటా బాలరాజు, నార్కేమిల్లి సురేష్, గరక దుర్గారావు, దాదా, ఎస్ కే అజీజ్, ఏఐకేఎంఎస్ నాయకులు కిలాడి బాబురావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల విజేత రైబాకినా..
# ఫైనల్లో సబలెంకాపై థ్రిల్లింగ్ విక్టరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ మహిళల విజేతగా ఎలెనా రైబాకినా నిలిచింది. మెల్‌బోర్న్‌లో శనివారం (జనవరి 31) జరిగిన మ్యాచ్ లో ప్రపంచ నంబర్ వన్ అరీనా సబలెంకాను ఓడించి టైటిల్ తమ ఖాతాలో వేసుకుంది. హోరాహోరీగా సాగిన ఫైనల్లో రైబాకినా 6-4, 4-6, 6-4 తేడాతో ఓడించి తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. మూడేళ్ల క్రితం 2023లో జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో సబలెంకా చేతిలో ఓడిపోయిన రైబాకినా తాజా విజయంతో ప్రతీకారం తీర్చుకుంది. రైబాకినాకు ఇదే తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ కావడం విశేషం. 2023 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో రైబాకిన తొలి సెట్ గెలిచి ఆ తర్వాత వరుసగా రెండు సెట్లలో సబలెంకా చేతిలో ఓడిపోయింది. 2026 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో కూడా అదే సీన్ రిపీట్ అయ్యేలా కనిపించింది. తొలి సెట్ ను రైబాకిన చాలా కూల్ గా 6-4తో గెలుచుకుంది. అయితే రెండో సెట్ లో మాత్రం సబలెంకా ధాటికి వెనకబడి పోయింది. ఈ నెంబర్ వన్ సీడ్ హార్డ్ హిట్టింగ్ దెబ్బకు రైబాకిన వద్ద సమాధానం లేకుండా పోయింది. కీలకమైన సమయంలో సర్వీస్ కోల్పోయి సెట్ ను 3-6 తేడాతో చేజార్చుకుంది. నిర్ణయాత్మక మూడో సెట్ ప్రారంభంలో అంతా సబలెంకా హవా కొనసాగింది. తన సర్వీస్ ను నిలుపుకోవడంతో పాటు రెండో గేమ్ లో రైబాకిన సర్వీస్ ను బ్రేక్ చేసి 2-0 ఆధిక్యంలో నిలిచింది. ఆ తర్వాత తన సర్వీస్ నిలుపుకొని 3-0 ఆధిక్యంలోకి వెళ్ళింది. ఈ సమయంలో సబలెంకా విజయం ఖాయమని చాలామంది భావించారు. అయితే ఇక్కడ నుంచి రైబాకిన షో స్టార్ట్ అయింది. తన సర్వీస్ ను నిలుపుకొని తొలి గేమ్ గెలిచిన ఈ కజకిస్తాన్ ప్లేయర్ ఆ తర్వాత టాప్ లెవల్ ఆట తీరుతో చెలరేగిపోయింది. వరుసగా ఐదు గేమ్ లు గెలిచి 5-3 ఆధిక్యంలోకి వెళ్ళింది. తన సర్వీస్ ను జాగ్రత్తగా నిలుపుకొని మ్యాచ్ తో పాటు టైటిల్ కూడా గెలుచుకుంది.

# వరల్డ్ కప్ సెమీస్‌లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్.. టీమిండియా పరిస్థితి ఏంటి..?




**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్-19 వరల్డ్ కప్ లో భాగాంగా ఇప్పటికే మూడు జట్లు సెమీ ఫైనల్ కు అర్హత సాధించాయి. గ్రూప్ లో ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్ తో పాటు గ్రూప్-బి లో ఇంగ్లాండ్ ఇప్పటికే సెమీస్ కు చేరుకున్నాయి. గ్రూప్ ఏ లో ఆస్ట్రేలియా ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో విజయం సాధించింది. మరోవైపు ఆఫ్ఘనిస్తాన్ ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో మూడు విజయాలతో సెమీస్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకుంది. మరోవైపు గ్రూప్ బి లో ఇంగ్లాండ్ ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో గెలిచి సెమీస్ కు చేరుకుంది. గ్రూప్ బి లో ఇండియా లేదాపాకిస్థాన్ జట్లలో ఒక జట్టే సెమీస్ కు చేరే అవకాశం ఉంది. అండర్-19 వరల్డ్ కప్ సూపర్ సిక్స్ లో భాగంగా ఇండియా ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్ ల్లో విజయం సాధించింది. మరోవైపు పాకిస్థాన్ ఆడిన మూడు మ్యాచ్ ల్లో రెండు గెలిచింది. రెండు జట్లు ఆదివారం (ఫిబ్రవరి 1) బులవాయోలోని క్వీన్ స్పోర్ట్స్ క్లబ్‌లో మ్యాచ్ ఆడాల్సి ఉంది. సెమీస్ కు చేరాలంటే ఈ రెండు జట్లకు చివరి మ్యాచ్ చాలా కీలకం. ఇండియా గెలిస్తే నేరుగా సెమీ-ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ఒకవేళ టీమిండియా ఓడిపోయినా సెమీస్ కు వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే భారీగా ఓడిపోకుండా చూసుకోవాలి. ఓవరాల్ గా ఈ మ్యాచ్ లో ఇండియాకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయి. సెమీ ఫైనల్లో పాకిస్థాన్ ను ఇంటికి పంపే సువర్ణావకాశం టీమిండియాకు ముందు ఉంది. ఇటీవలే జరిగిన ఆసియా కప్ ఫైనల్లో ఇండియాను పాకిస్థాన్ ఓడించింది. ఆ పరాజయానికి ప్రతీకారం తీసుకునే అవకాశం టీమిండియాకు ఇప్పుడు వచ్చింది.ఇప్పటివరకు టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా వస్తున్న భారత జట్టు స్థాయికి తగ్గట్టుగా ఆడితే పాకిస్థాన్ పై గెలవడం అంత కష్టం కాదు. వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, ఆయుష్ మాత్రే, అభిజ్ఞాన్ కుండు చెలరేగాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. పాకిస్థాన్ లాంటి జట్టును ఇంటికి పంపించి సెమీస్ కు చేరుకుంటే అంతకంటే కిక్ ఏం ఉంటుంది అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# టీ20 ప్రపంచకప్‌కు ముందు ఆస్ట్రేలియాకు బిగ్ షాక్... స్టార్ పేసర్ ఔట్!

**గాయం కారణంగా టీ20 ప్రపంచకప్‌కు దూరమైన ప్యాట్ కమిన్స్**

**తుది జట్టులో కమిన్స్ స్థానంలో బెన్ ద్వార్షుయిస్‌కు చోటు**

**గాయం నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చిన జోష్ హేజిల్‌వుడ్**

**మిచెల్ మార్ష్ కెప్టెన్సీలో బరిలోకి దిగనున్న ఆస్ట్రేలియా**




**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిబ్రవరి 7న ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్‌కు ముందు ఆస్ట్రేలియా జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జట్టు స్టార్ పేస్ బౌలర్, కీలక ఆటగాడు ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా మెగా టోర్నీకి పూర్తిగా దూరమయ్యాడు. ఈ మేరకు ప్రావిజనల్ జట్టులో రెండు మార్పులు చేసి, 15 మందితో కూడిన తుది జట్టును క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ఇవాళ ప్రకటించింది. గతేడాది జూలైలో వెన్ను గాయానికి గురైన కమిన్స్, ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. దీంతో అతడిని టోర్నీ నుంచి తప్పించాలని సీఏ నిర్ణయించింది. కమిన్స్ స్థానంలో మరో పేసర్ బెన్ ద్వార్షుయిస్‌ను జట్టులోకి తీసుకున్నారు. అదే సమయంలో టాప్ ఆర్డర్ బ్యాటర్ మ్యాథ్యూ షార్ట్‌ను కూడా తుది జట్టు నుంచి తొలగించారు.అయితే, గాయాల కారణంగా యాషెస్ సిరీస్‌కు దూరమైన మరో ప్రధాన పేసర్ జోష్ హాజిల్‌వుడ్ పూర్తి ఫిట్‌నెస్ సాధించి జట్టులోకి తిరిగి రావడం ఆసీస్‌కు ఊరటనిచ్చే అంశం. పాకిస్థాన్ పర్యటనకు దూరమైన టిమ్ డేవిడ్ కూడా తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఈ జట్టుకు మిచెల్ మార్ష్ సారథ్యం వహించనున్నాడు. హేజిల్‌వుడ్, నాథన్ ఎల్లిస్, జేవియర్ బార్ట్‌లెట్‌లతో పేస్ విభాగం బలంగానే ఉంది. శ్రీలంక, భారత్‌లో జరగనున్న ఈ టోర్నీలో స్పిన్‌కు ప్రాధాన్యం ఇస్తూ ఆడమ్ జంపా, మాథ్యూ కునెమన్‌లను జట్టులో చేర్చారు. ఆస్ట్రేలియా గ్రూప్-బీలో ఉండగా, ఫిబ్రవరి 11న కొలంబోలో ఐర్లాండ్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది.



నైరా బెనర్జీ యొక్క అద్భుతమైన రెడ్ చీర త్రోబ్యాక్

# #బార్డర్ 2.. 'దురంధర్'ని టచ్ చేయడం అసాధ్యం



బాలీవుడ్ మీడియా ఒక్కోసారి ఊదరగొట్టేస్తుంటుంది. ముఖ్యంగా ఉత్తరాది బాక్సాఫీస్ వద్ద సౌత్ సినిమా డామినేషన్ ని హిందీ మీడియా తట్టుకోలేకపోతోంది. పర్యవసానంగా బాలీవుడ్ రైజింగ్ ని చూడాలని కసిగా వేచి చూస్తోంది. కరోనా క్రైసిస్ తర్వాత ఉత్తరాదిన దక్షిణాది సినిమా హవా కొనసాగడం... హిందీ పరిశ్రమ డిజాస్టర్లతో నీరసపడిపోవడంతో ఇంతకాలం వేచి చూసింది. షారూఖ్ పఠాన్- జవాన్ కొంతవరకూ ఊరట. స్త్రీ 2, చావా లాంటి సినిమాలు ఆదుకున్నాయి. ఇప్పుడు రణ్ వీర్ సింగ్ -దురంధర్- హిందీ పరిశ్రమ గౌరవాన్ని కాపాడింది. -దురంధర్- చిత్రం 50రోజుల్లో 800కోట్ల నెట్... వసూళ్లను సాధించడం నిజంగా ఒక రికార్డ్. అయితే దురంధర్ వసూళ్ల విషయంలో కొన్ని హిందీ మీడియాలు చాలా హైప్ క్రేయేట్ చేయడానికి ప్రయత్నించాయన్నది వాస్తవం. ఒరిజినల్ లెక్కలకు మీడియా చూపించిన లెక్కలకు కచ్చితంగా తేడా ఉంది. అయినా దురంధర్ క్లీన్ బ్లాక్ బస్టర్ గా రికార్డులకెక్కిందనడంలో సందేహం లేదు.అయితే ఇప్పుడు సన్నీడియోల్ లాంటి సీనియర్ హీరో నటించిన బార్డర్ 2 చిత్రం విషయంలోను బాలీవుడ్ మీడియా అత్యుత్సాహం చూస్తుంటే ఇది చాలా కామెడీగా అనిపిస్తోంది. బార్డర్ 2 చిత్రం 6 రోజుల్లో 213 కోట్ల నెట్ వసూలు చేసింది. అయితే బార్డర్ 2 దురంధర్ రికార్డులను కొట్టేస్తుంది! అంటూ ఒక సెక్షన్ మీడియా ప్రచారం చేస్తోంది. నిజానికి బార్డర్ 2 కి అంత సీన్ లేదని కొందరు క్రిటిక్స్ విశ్లేషించారు.బార్డర్ 2 చిత్రం 50 రోజులు ఆడినా 800కోట్లు తేవడం కష్టం.. ఇప్పటికి బాగా ఆడుతున్నా కానీ, దురంధర్ రన్ వేరే.. దురంధర్ చిత్రానికి సంక్రాంతి సెలవులు బాగా కలిసొచ్చాయి... సౌత్ లో కూడా బాగా ఆడింది.. ఆ పరిస్థితి సన్నీడియోల్ బార్డర్2 చిత్రానికి లేదు. దురంధర్ ఒరిజినల్ కథతో.. బయోపిక్ కేటగిరీలో వచ్చిన సినిమా కాబట్టి అన్ స్టాపబుల్ గా దూసుకెళ్లింది.. కానీ బార్డర్ 2 సీక్వెల్ సినిమా... ఇప్పటికే చూసేసిన ఎమోషన్స్ రొటీన్ వార్ డ్రామా కాబట్టి దీనికి అంత సీన్ లేదని విశ్లేషిస్తున్నారు.

నిజానికి బార్డర్ 2 చిత్రానికి పండగ సెలవులు ఏవీ కలిసి రాలేదు. కేవలం వీకెండ్స్ పై మాత్రమే ఆధారపడి ఫుల్ రన్ ని సాగించాల్సి ఉంటుంది. అందువల్ల దురంధర్ రేంజులో వసూలు చేయడం సాధ్యపడదు. అలాగే బార్డర్ 2 కి రెండో వారంలో అసలైన టెస్ట్ మొదలవుతుంది. ఇంకా నాలుగైదు వారాలు భారీగా వసూలు చేయాల్సి ఉంటుంది. కానీ ఈ దేశభక్తి సినిమా దురంధర్ స్థాయికి వెళుతుందని ట్రేడ్ భావించడం లేదు. అయితే బార్డర్ 2 సన్నీడియోల్ కెరీర్ బెస్ట్ హిట్ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఈ చిత్రంలో నటించిన వరుణ్ ధావన్, అహాన్ శెట్టి లాంటి యువహీరోలకు ఒక మంచి హిట్టు దక్కినట్టయిం ది. ఇకపై యంగ్ హీరో లు సోలో హిట్లతో నిరూపించాల్సి ఉంటుంది.



షామా సికిందర్ అద్భుతంగా కనిపిస్తున్నాడు!

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965